60th Year of Publication షష్ఠ్యుత్సవ సంవత్సరం

జమీన్‌రైతు

స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు

మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి

ESTD. 1930
Regd. No. H. NL. 18
సంపుటి 60 సంచిక 17
28.4.1989
నెల్లూరు
శుక్రవారం
12 పేజీలు రూ 1.50

మార్పు పార్టీకే ముప్పు!

రాజీవ్‌గాంధీ తప్పటడుగు వేయకూడదు!



మార్చితే నష్టం మీకుకాదు; పార్టీకి, నాయకుడికి!

◆◆ హైదరాబాదు వృత్తాంతం ◆◆

పి సి సి అధ్యక్షుల విషయంలో గత రెండు వారాలనుంచి ఏర్పడిన అయోమయ పరిస్థితి ఇంకా యధాతథంగానే వుంది. పి సి సి అధ్యక్షుడ్ని మారుస్తారా? మారిస్తే ఎందుకు? ఎప్పుడు? కొత్త అధ్యక్షుడుగా ఎవర్ని నియమించబోతున్నారు? తెలంగాణా నాయకుడ్నా? ఆంధ్రుడ్నా? రాయలసీమ వాసినా? లేక పి సి సి అధ్యక్షుడ్ని యధాతథంగా వుంచి కార్యవర్గంలోకాని, సమన్వయ సంఘంలోకాని మార్పుచేర్పులేమైనా చేస్తారా? అసలు పి సి సి లో మార్పు తలపెట్టవలసిన అవసరం ఎందుకు వచ్చింది? ఆంధ్ర అసమ్మతి నాయకుల ఒత్తిడికి రాజీవ్‌గాంధీ తలవొగ్గాడా? లేక కె. ఎల్. సింగ్ వంటి ద్వితీయశ్రేణి నాయకులు రాజీవ్‌గాంధీకి తెలియకుండానే ప్రతికలలో ఇటువంటి అనుమానాల వ్యాప్తికి అస్కారం కల్పిస్తున్నారా?

చెప్పుకుంటూపోతే అన్నీ ప్రశ్నలే. సమాధానాలుదొరికే అవకాశం కన్పించడం లేదు. ఢిల్లీనుంచి రోజుకొకరకమైన వార్త వెలువడుతూంది. ఢిల్లీ నాయకులు రోజుకొక ప్రకటనచేస్తున్నారు. ఏదినమ్మాలో, ఏది నమ్మకూడదో స్థానిక నాయకులకు అర్థంకావడంలేదు. పార్లమెంటు సభ్యులు కె. ఎస్. రావు, బాలాగౌడ్; జగన్నాథరావు, మాణిక్యరావు, కేశవరావు, వెంకటస్వామి వగైరా తెలంగాణా నాయకులు జనార్దనరెడ్డి మార్పుకోసం విక్రమార్కుడి పట్టుదలతో పనిచేస్తున్నారు. విందులు వినోదాలతో ఢిల్లీ నాయకులను మత్తుపెట్టడానికి ప్రయత్నిస్తున్నారు. పాపం, అనవసరంగా డాక్టర్ మర్రిచెన్నారెడ్డిని ఈ రొచ్చులోకి లాగారు అసమ్మతీయులు. పి సి సి అధ్యక్షతకు ఆయన పేరును ప్రచారంలోకితెచ్చి, ఆయన్ను ఢిల్లీకి లాక్కునివెళ్ళి, రాజీవ్‌గాంధీ దర్శనం చేయించి, ఢిల్లీ లో కూర్చుండబెట్టారు. ఆయన పరిస్థితి ఇప్పుడు పెద్దఇరకాటంలో పడిపోయింది. గురువారంనాడు పి సి సి విషయమై ప్రకటన చేస్తానన్న కె. ఎల్. సింగ్ ఆ రోజంతా పత్రికలవారికి ముఖం చాటేసి తిరిగారు. శుక్రవారం ప్రధాని రాజీవ్‌గాంధీ బెంగుళూరు వెళ్తున్నారు. ఈలోపల ఏమిమార్పులు జరుగుతాయో తెలియదు. చెన్నారెడ్డి పేరుమాత్రం పత్రికలలో ప్రముఖంగా వచ్చింది. ఇప్పుడు పి సి సి అధ్యక్షత లేకుండా, వట్టిచేతులతో హైదరాబాదుకు తిరిగిరావడమంటే అవమానం క్రిందలెక్క. పి సి సి వస్తుందన్న గ్యారంటీ కన్పించడంలేదు.

ఇంకొక ప్రక్క పి సి సి లో మార్పు చేయకూడదని తెలంగాణా నుంచి పి. జనార్దనరెడ్డి వర్గం, విజయవాడ రత్నకుమారి, దాదాపుగా రాయలసీమ నాయకులందరూ పట్టుబడుతున్నారు. కొందరు ఢిల్లీకికూడా వెళ్ళారు. వీరికి శ్రీ పి వి నరసింహారావు మద్దతు దొరికిందంటున్నారు.

శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి మాత్రం ఈ గందరగోళంతో తనకేమీ నిమిత్తంలేదనే ధోరణితో ప్రవర్తిస్తున్నారు. తన పదవిని కాపాడుకునేందుకు ఢిల్లీకి వెళ్ళకపోవడమే కాదు-పదవికి ప్రమాదంలేదన్న ధీమాతో జిల్లాల పర్యటనకూడా చేస్తున్నారు. పిసిసి

—కొరవ 13 వ పేజీలో

కాంగ్రెస్ కేంద్రీకృతాధికారం పార్టీ వినాశకారి అవుతుంది!

ప్రధాని, కాంగ్రెస్ అధ్యక్షుడైన రాజీవ్‌గాంధీ తన నాయకత్వాన్ని తానే దిగజార్చుకుంటున్నారు; తన గౌరవాన్ని తానే కించపరచుకుంటున్నారు; తన వ్యక్తిత్వాన్ని తానే పోగొట్టుకుంటున్నారు; తన పేరవున్న గ్లామర్‌ను తానే పటాపంచలు చేసుకుంటున్నారు; తన భవిష్యత్తును తానే అంధకారం చేసుకుంటున్నారు; తనగోతిని తానే త్రవ్వుకుంటున్నారు; ప్రభుత్వాధినేతగా ప్రతిష్ఠను కోల్పోయారు; పార్టీ అధినేతగా పట్టులేకుండా చేసుకుంటున్నారు! అయినగాని, ఆయన పేరుతో గాని జరుగుతున్న నిర్ణయాలు, కార్యకలాపాలు, పోకడలు చూస్తుంటే ఈ అభిప్రాయాలు రోజురోజుకు దృఢమవుతున్నాయి.

ప్రస్తుతం దేశానికి కాంగ్రెస్ తప్ప గత్యంతరం లేదు. అదేవిధంగా కాంగ్రెస్‌కు నాయకత్వం వహించగల వ్యక్తి రాజీవ్ గాంధీ తప్ప మరొకరు లేరు. ప్రతిపక్షాలు

మా రాజకీయ పరిశీలకుడు

ఎంత విష ప్రచారమైనా చేయవచ్చు; ఎంతగానైనా దుమ్మెత్తి పోయవచ్చు. కాని కాంగ్రెస్‌నాయకత్వగం ధారణపొందుతు దేశానికి కాంగ్రెసు, కాంగ్రెసుకు రాజీవ్ అనివార్య మనే అభిప్రాయంలో వున్నారు. రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీలు, నాయకుల పలుకుబడి ప్రభావంవల్ల కొన్ని రాష్ట్రాలకు పరిమితం కావచ్చు. దేశస్థాయిలో ... మాత్రం అది! అటువంటప్పుడు రాజీవ్‌గాంధీ పార్టీ వ్యవహారాల్లో కూడా అనుసరిస్తున్న అనిశ్చిత అనిర్ణయమైనటి విధానాలను పరిశీలిస్తుంటే కాంగ్రెస్‌కు ఏమి పట్టిందా అనే ఆవేదన కలుగుతుంది. దేశాన్ని, కాంగ్రెస్‌ను ఇక దేవుడు రక్షించవలసిందనే నిస్పృహభావం ఏర్పడుతుంది.

పార్టీకి కాంగ్రెస్ అధ్యక్షుల విషయంలో వస్తున్న వార్తలు, పత్రికా ప్రకటనలు

—కొరవ 10వ పేజీలో

పినాకి శీర్షం

"వందేమాతరం" పునఃదర్శనం

యాభైఏళ్ళనాటి "వందేమాతరం" చిత్రాన్ని 23 తేదీ హైదరాబాదు దూరదర్శన్‌లో వేశారు. అంత పాతచిత్రాన్ని కొత్తతరంవారికి చూపించడం, పాతకొత్త చిత్రాలమధ్య అన్ని రంగాలలోవున్న అంతరాన్ని అవగాహన చేసుకునే అవకాశం కల్గించడం అభినందనీయమైన విషయం. హైదరాబాదు దూరదర్శన్‌లో దీనిని ఎన్నికచేసినదెవరో, ఆ వ్యక్తికి లేదా కమిటీకి అభినందనలు చెందాలి!

1939 లో "వందేమాతరం" సినీ ప్రేక్షకలోకంలో సంచలనం కల్గించిన చిత్రం. మోసం చేయడమే వృత్తిగాగల ఒక కిలాడివాని అరవ తెలుగుమాటలు, ఇల్లెక్కి కాగోడమాడే అల్లరి పాత్ర, 'పూలో పూలో' అన్నపాట ఆరోజుల్లో ప్రతిఒక్కరినోట నానుతుండేవి. యాత్రికుల్ని విడుదలైనప్పుడే నేనూ ఆ చిత్రాన్ని చూశాను; కాని ఒక్కొక్కటి మంచిచెడులను గమనించగలిగిన వయసు కాదు. "నువ్వెవరా నరి" అనేమాట "నువ్వు దాసరి" అని వాడుకలోకి వచ్చింది వందేమాతరం చిత్రం నాటినుంచే ననుకుంటాను. ఆరోజుల్లో ఆచిత్రం అందరిమన్ననలకు, ప్రశంసలకు పాత్రమైంది. 21-4-1939 'జమీన్‌రైతు' సంచికలో రామానాయుడు గారు ఆ చిత్రాన్నిగూర్చి ముక్తసరిగా వెలిబుచ్చిన అభిప్రాయం చదవండి—

"ఈ ఫిలిం కొత్తహాలులో 21 దినముల నుండి ప్రదర్శింపబడుతున్నది. పల్లెటూళ్ళ ప్రజ ఇప్పుడిప్పుడే మూగుతున్నారు. 'గృహలక్ష్మి' కంటే ఇదే పల్లెటూళ్ళకు నచ్చిన ఫిలిం అని ఆ ప్రజల అభిప్రాయంకూడా.

"ఆక్షేపణలు, విమర్శలు- ఇవి హైక్లాసువారి అభిరుచులు. కంటికినచ్చిందా, కమ్మగావుందా అనేది మాత్రమే సామాన్య ప్రజలకు కావలసినది.

"ఇప్పటికి వచ్చిన 48 తెలుగు ఫిలిములలో దీనికే ప్రధాన బహుమతి ఇవ్వతగిందని నా దృఢాభిప్రాయం. చిల్లర లోపాలా- ప్రతివారి ఫిలిములకు మాత్రం లేవా ఏమిటి?"

ఈ లఘువ్యాఖ్యనుబట్టి రెండు విషయాలు తెలుస్తాయి. 1939 ఏప్రిల్ 1తేది నాటికి విడుదలైన తెలుగు చిత్రాలు 48 అనేది ఒకటి. వాటిలో "వందేమాతరం" ఉత్తమచిత్రం అనేది రెండవది. అంతకుముందు గృహలక్ష్మి, విప్రనారాయణవంటి పిక్చర్లు వచ్చాయి. ఆ రెండిటిలోనూ కాంచనమాల వన్నెశృంగారాన్ని చాటిచెప్పిందని; వందేమాతరంలో ఆమె పాత్ర అందుకు భిన్నమైనదని, సాత్వికంగా ఇందులో అత్యంతంగా రాణించిందని విమర్శకులన్నారు.

'వందేమాతరం' వాహినీవారి చిత్రం. బి. ఎన్. రెడ్డిగారు దర్శకులు. అప్పుడు ప్రతి చిత్రమూ ఒక సమస్యను కథావస్తువుగాతీసుకొని, సంఘసంస్కరణకుపక్రమించేది. గృహలక్ష్మి త్రాగుడు ఎంత వినాశకారో కళ్లకుకట్టిన చిత్రం. రైతుబిడ్డ జమీందారుల దౌష్ట్యాన్ని ప్రతిఘటించి, రైతులను తట్టిలేపిన చిత్రం. మాలపిల్ల అగ్రకులంలనే అహంకారంమీద దండెత్తిన చిత్రం. చిత్రంపేరు గుర్తుకు రావడంలేదు కాని, వితంతువివాహానికి గౌరవం కల్గించిన చిత్రం ఒకటి వచ్చింది. బహుశా అందులో నాగయ్య, కుమారి నటించినట్లు జ్ఞాపకం. ఆరోజుల్లోనే వరకట్నాన్ని గర్హిస్తూ ఒక చిత్రం వచ్చింది-వరవిక్రయం అనుకుంటాను. వందేమాతరంకూడా ఆ కోవలోనిదే-నిరుద్యోగానికి నిలువుటద్దంపట్టి, డిగ్రీ సర్టిఫికేటుకు చిత్తుకాగితంకంటే విలువలేదని చాటిన చిత్రం. ఇప్పుడు-సమస్యాలేదు, సంఘమూలేదు-జనం విరగబడిచూడదానికి తగిన మసాలా సమకూర్చి, యువతలో వెర్రిరెత్తించి దబ్బుచేసుకోవడమే! అక్రమకళగా, సంఘసేవగా చెలామణి అయిపోతున్నది!

వందేమాతరం చిత్రానికి ఆ రోజుల్లో ఎంత పేరో ముందే చెప్పాను. అదేవిధంగా ఆనాడు తారాపథంలోవున్న నటి కాంచనమాల. ఆమె అందచందాలు, వొంపుసొంపులు, సొగసు ప్రోయగాలను గూర్చి గొప్పగా చెప్పుకునే వారు.

—కొరవ 8వ పేజీలో

జమీన్‌రైతు

ఆశాభంగం!

కర్ణాటకలో రాష్ట్రపతిపాలన విధింపు ప్రతిపక్షాలకు కాంగ్రెస్ మీద దుమ్మెత్తడానికి తగిన ఆయుధంగా వుపయోగపడలేదు. వాటికి రిందారుకాని, వూపు అందుకోలేదు. ప్రజలూ పెద్దగా పట్టించుకోలేదు. ఆ సమస్య ప్రతిపక్షాలకు పెద్ద ఆశాభంగాన్నే కల్గించింది.

మామూలుపరిస్థితుల్లో అయితే కర్ణాటక సమస్య తీవ్రమైన అలజడిని, ఆందోళనను కల్గించివుండాలి. కాని కర్ణాటకలో మంత్రి వర్గము, శాసనసభ రద్దుగావించబడి, రాష్ట్రపతి పాలన విధింపుకు దారితీసిన పరిస్థితులు అటువంటి ఆందోళనకు బలాన్ని ఇవ్వలేదు. ఈ సమస్యకు సంబంధించి రెండు అభిప్రాయాలున్నాయి. పార్టీ బలం, మంత్రివర్గబలం శాసనసభలో నిరూపితం కావాలనే సిద్ధాంతం ప్రకారం ముఖ్యమంత్రి బొమ్మయ్ ఏప్రెల్ 27 తేది నాటికే శాసనసభ సమావేశాన్ని పిలిచి, అందులో తమబలాన్ని నిరూపించుకోగలనని, శాసనసభలో జనతాదళ్‌దే మెజారిటీ అని, తన ఆధిక్యతను రుజువుచేసుకోడానికి అవకాశమివ్వవలసిందిగా కోరినప్పుడు గవర్నరు అప్పటివరకు వూరుకుండవలసింది; రాష్ట్రపతిపాలన విధింపుకు సిఫారసు చేయడం ద్వారా తొందరపడ్డారు అనేది ఒకవాదం. ప్రతిపక్షాలు ఈ వాదంతోనే కర్ణాటకలో కేంద్రం ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేసిందని నిందిస్తున్నాయి. వినడానికి, చూడడానికి ఈ వాదం సమంజసమైనదనే అనిపిస్తుంది.

కాని గవర్నర్ రాష్ట్రపతిపాలనను సిఫారసు చేయడం, కేంద్రం గవర్నరు సిఫారసును ఆమోదించి వ్యవహరించడంలో ఏమాత్రం తొందరపడలేదనే వాదనకూడా సబబుగానే తోస్తుంది. పంతొమ్మిదిమంది శాసనసభ్యులు బొమ్మయ్ మంత్రివర్గానికి తమ బలాన్ని వుపసంహరించుకుంటున్నామని ఒక్కొక్కరుగా వ్రాతమూలకంగా గవర్నరుకు తెలిపినపుడు, ఆ వ్రాతలు నిజమైనవేనని రుజువైనపుడు, వారిబలం వుపసంహరణతో జనతాదళ్ మంత్రివర్గం శాసనసభలో మెజారిటీ కోల్పోయిందనేది స్పష్టంగా తెలుస్తున్నపుడు రాష్ట్రపతి పాలన విధింపు సిఫారసుతప్ప గవర్నరుకు మరొకమార్గం ఏముంది? అది అప్రజాస్వామిక తొందరపాటుచర్య ఎట్లాఅవుతుంది? కుట్ర కుతంత్రాలతో జనతాదళ్ ప్రభుత్వాన్ని కూలదోయడంక్రిందకు ఎట్లా వస్తుంది? ప్రతిపక్షాలు కాబట్టి కాంగ్రెస్‌మీద నెపం ఎన్నాలకాబట్టి ఎన్నడంతప్ప, మంచోచెడో దుష్ప్రచారం చేయాలికాబట్టి చేయడంతప్ప వారివాదన కించిత్ అయినా సమ్మతకరంగా, సమర్థనీయంగా వుందా?

బొమ్మయ్ ప్రభుత్వానికి బలాన్ని వుపసంహరించినవారిలో కొందరు తర్వాత తమ అభిప్రాయాన్ని మార్చుకొని వ్యతిరేక లేఖలను వెనక్కుతీసుకొని, వాటిస్థానంలో సమర్థనలేఖలను ఇవ్వడం స్వచ్ఛందంగా జరిగివుంటుందా? ఏదో ప్రలోభానికో, ఎరకో లోనై, బొమ్మయ్ వలలోపడి ఆయనచెప్పినట్లు తిరిగి వ్రాసియిచ్చారని ఎందుకు అనుకోకూడదు? బేరసారాలతో, బలవంతంతో సభ్యులను లొంగదీసుకోవడం; వ్యతిరేకులను అనుకూలురను గావించుకోవడం ప్రజాస్వామ్యమవుతుందా? వున్నతవిలువలను, సాంప్రదాయాలను నెలకొల్పిన దవుతుందా? ప్రతిపక్షాలు తమకనుకూలంగా నిర్వచించుకునేదే ప్రజాస్వామ్య సిద్ధాంతంకాదు; తమకు అనుకూలమైనవే వున్నతవిలువలు కావు. ఎవరు అనుసరించినా, ఎవరు భంగపరచినా ప్రజాస్వామ్య సిద్ధాంతంకాని, విలువలుకాని ఒక్కటే!

బొమ్మయ్‌ని తొలగించి, ఏ దేవగౌడనో లేక ఏ కాంగ్రెస్ నాయకుణ్ణో ముఖ్యమంత్రిస్థానంలో ప్రతిష్ఠించివుంటే ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని భ్రష్టుపట్టించడంగానే వుండేది. ఇప్పుడు కర్ణాటకలో ప్రజాస్వామ్యం అవినీతి అక్రమచర్యలతో అపహాస్యం పాలుకాకుండా కాపాడబడడమే జరిగింది. అది హర్షదాయకమేగాని విమర్శనీయం కాదు!

అయితే ప్రతిపక్షాలు నోరువిప్పే వీలులేకుండా, వేలెత్తిచూపే అవకాశం లేకుండా వ్యవహరించి వుండవచ్చు. బొమ్మయ్ మంత్రివర్గాన్ని రద్దుచేయకపోయినా అంతఃకలహాలతో దానంతట అదే పతనమైవుండేది. అంతవరకు ఓపికపట్టివుంటే కాంగ్రెస్‌మీద ఈ అపవాదుకుకూడా ఆస్కారం వుండేదికాదు!



28-4-1939
20 పేజీలు అదా

నెల్లూరుజిల్లా కాటక పరిస్థితులు

జిల్లాలోని కాటక పరిస్థితులలో కూలీలకు పనులు కల్పించుటకు బోర్డువారు కొన్నిరోడ్లు వేయించుటకై ప్రభుత్వము వారిని గ్రాంటు యివ్వమని కోరుటకు రెవిన్యూ మంత్రి స్థానిక మంత్రిగార్ల వద్దకు 16తేది రాయబారం వెడలిరి.

50 ఏళ్ల క్రితం ఈ వారం

జామీజిల్లాగా ప్రకటించబడేదు గాన జామీనిధినుండి యిచ్చుటకు వీలులేదనియు, జనరల్ ఫండులో ధనం లేదనియు చేతులు వెల్లకింవేసిరి.

స్థానిక మంత్రి గోపాలురెడ్డిగారు ఆలోచిస్తామనిరి.

రాయబారం వెడలినవారు జిల్లాబోర్డు ప్రెసిడెంటు, వైస్ ప్రెసిడెంటు, వేగ రామిరెడ్డి, గురవయ్యనాయుడు, పెడ మాళ్ళనాయుడుగారలు.

రెవిన్యూమంత్రిగారు జామ ప్రాంత పరిస్థితులు ఒక మాటు చూచిస్తేనే బాగుండేది. మాకు వోడుగల శాసన సభ్యులేరి?

ప్రజలకు తుపాకులిస్తే ఇక పోలీసుశాఖ ఎందుకు?

ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు ప్రతి గ్రామంలో రక్షకదళాన్ని ఏర్పరచి, అందులో ఒకరికో, ఇద్దరికో తుపాకులకు లైసెన్సులు ఇస్తామని ప్రకటించడం 'అతి తెలివి అమాత్యులు' వరసగా వుంటున్నది. అయితే, ఇలాంటప్పుడు ప్రజారక్షణకోసం పోలీసుశాఖ ఎందుకు? కుద్దదండగ! కేవలం శ్రీ చెంచురామయ్య హత్యకు, ప్రభుత్వ ఆస్తులకు నక్సలైట్లు తీవ్రనష్టాన్ని కల్గించినందుకు కల్గిన ఆవేశం శ్రీ ఎన్.టి రామారావును ఈ నిర్ణయానికి పురిగొల్పి వుండవచ్చు. తుపాకులకు లైసెన్సులిచ్చే ఈ ప్రతిపాదన గ్రామీణ ప్రజల్లో భయోత్పాతాన్ని కలిగిస్తుంది. గ్రామాల్లో ఇప్పుడు వున్న గ్రామకక్షలకుతోడు మరికొన్ని కొత్తకక్షలు ఈ ప్రకటన అమలుద్వారా చెలరేగుతాయంటే అతిశయోక్తికాదు.

ఇలా గ్రామీణ ప్రజలను ఆయుధాలిచ్చి యుద్ధోన్మాదాన్ని రెచ్చగొట్టేబదులు పోలీసుశాఖలో క్రమశిక్షణ, ప్రావీణ్యం పెంపుకోసం ఈ నిధులను కేటాయిస్తే

జనవాణి

బాగుంటుంది. ప్రభుత్వానికి, నక్సలైట్లకు మధ్యవున్న పోరాటాన్ని ప్రజాజాహుళ్యంలోకి ఈడ్చి, ప్రజలకు నక్సలైట్లకు మధ్య కార్చిచ్చు రగిలించి ప్రజలను మరింత అశాంతిపాలుచేసే ఈ ప్రయత్నాన్ని ముఖ్యమంత్రి విరమించాలి. శ్రీ ఎన్. టి. రామారావు క్షణికావేశాలకు లోనుకాకుండా నక్సలైట్ల నిర్మూలనకు శాశ్వతపథకాలను విజ్ఞుల సహాయంతో ఆలోచించాలి.

నెల్లూరు -వి. వెంకటరామిరెడ్డి

ఎవరు బాధ్యులు?

తమ తప్పిదాలను కప్పిపుచ్చుకునేందుకు రాజకీయ నాయకులు ఏవేవో అవసరంకొద్దీ మాయమాటలు చెప్తుంటారు. ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొనివున్న కరెంటుకోత ఎవరి నిర్లక్ష్య ఫలితం? జలాశయాలన్నీ నిండుగావున్న పరిస్థితిలో కూడా ఈ సంవత్సరం గత ఏడాదికంటే ముందుగానే రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టిన ఘనత ఎవరికి దక్కాలి?

పెరుగుతున్న ప్రజావసరాల కను

—తరువ 7 వ పేజీలో

నెల్లూరు నగరంలో దీవులవంటి నామ్‌నిషానిలేని ప్రదేశాలెన్నో?

దీపాలంకే పేదవాళ్ళ జనసామర్థ్యం తప్ప ఎటూ కూడామార్గం లేకపోయినారు. దాదాపు జనాభా నాలుగు లక్షలకు, మునిసిపాలిటీ బడ్జెటు పదికోట్లకు చేరిన నెల్లూరు మహా నగరంలో ఒక మారుమూల, అందరిచేత విస్మరింపబడిన ఒక చిన్న ప్రదేశమని భావం.

దారి తెలియని పూళ్ళన్నా, దిమ్మ తిరిగి పడిపోవన్నా అని అడక్కైనాడు జమీందారీ గ్రామం దుస్థితిని గుర్తుచేసిన పాట. ఈనాడు ఇటువంటి అనాథ ప్రదేశాలకుకూడా ఎందుకు వర్తించదు అనే ప్రశ్న ఉదయిస్తున్నది. ఈ ప్రదేశం మునిసిపల్ లిమిట్సులోనేవుంది; తెలుగుదేశం కౌన్సిలరు వార్డులోనే చేరి వుంది; పిల్లలు మేకలవున్నాయి; ఇంకా వస్తున్నాయి; ఎత్తయిన, ప్రశాంతమైన, కొండల్లో మంచినీరువుండే ప్రదేశంకాబట్టి మధ్యతరగతి ఉద్యోగులు, కర్షకులు నివాసానికి ఉత్తమప్రదేశంగా ఎన్నుకుంటున్న ప్రాంతం ఇది. లేఔట్ ఆమోదించిన ప్రదేశం. కానిరోడ్లుగిల్లు, లైట్లుగియిట్లు, ఇతర సౌకర్యాలేమీలేని ప్రదేశం. నామ్‌నిషానిలేని ప్రదేశం. ఏముఖ్యంగా, అధికారులు కొన్నేండ్లకూడా కన్నెత్తిచూడని ప్రదేశం మామూలుబల్బులు గ్రుడ్డిగా వెలగడంతప్ప, ఇక్కడ ట్యూబులైటు కాంతికికూడా నోచుకోనని ప్రదేశం. వేదాయపాళెం సెంటరునుండి పడమరగా ఈ ప్రదేశానికి వంకర టింకరగా ఒక దారి వుంది: ట్రంకురోడ్డు కంటే పొదలకూరు రోడ్డు ఈ ప్రదేశానికి దగ్గర, కాని లే ఔట్‌లో వదలబడిన వీధులకు కూడా చెట్లుపుట్ట కొట్టి మునిసిపాలిటీవారు దారి చూపించలేదు. ఇల్లు కట్టుకోవాలంటే ఫీజులు చెల్లించి, ప్లాన్ ఆమోదింపచేసుకోవాలి; అభివృద్ధిపన్ను చెల్లించుకోవాలి. రేపు ఇంటిపన్నులా వేయబోతారు.

సింహపురి

ఏమిలేనిండి కాబట్టి మునిసిపాలిటీకి ఈ సుంకాలు చెల్లించాలి: పన్నులు కట్టాలి: ఇటుక, ఇసుక ట్రాక్టర్ల వాడిపట్టుకొని, ఏదో ఆశతో, క్రొత్తగా ఇళ్ళులేస్తున్న వారికు వచ్చి వీ యే టవున్‌ప్లానింగ్ సిబ్బందిగాని, ఇంకెవ్వరూ ఈ ప్రదేశాన్ని తొంగిచూడరు; దీని అతీగతి పట్టించుకోరు. నెల్లూరులో ఈ ప్రదేశంలో నివాసమున్నవారు రెండవతరగతి పౌరులనుకోవాలి. ఏఅభివృద్ధికి నోచుకోని, ఎవ్వరి చూపుపడని దుస్థితిలోవున్న ఇటువంటి ద్వీపంవంటి ప్రదేశాలు నెల్లూరు నగరంలో ఇంకెన్నివున్నాయో?

ఇప్పుడు మేము చెప్పిన ప్రదేశానికి మునిసిపల్ రికార్డుల్లో ఏమి పేరున్నదో తెలియదుగాని, విద్యుత్పృత్తికాల మాత్రం దాన్ని విద్యానగర్ అంటున్నది. పేదలో పెన్నిధి ఏమున్నదిగాని, ఈ ప్రదేశానికి కనీస సౌకర్యాలు కావాలి. అటు ట్రంకు రోడ్డును, ఇటు పొదలకూరురోడ్డును కలుపుతూ వీధుల నిర్మాణం జరగాలి; వీధుల వెంట దీపాలు వేయించాలి; వానాకాలంలో అదొక ద్వీపం కాకుండా చూడాలి; వెంటనే జరగవలసిన కనీసపుపనులివి.

మునిసిపల్ ఛైర్మన్ శ్రీ రమేష్‌రెడ్డి, ఇంజనీరు శ్రీ రామసుబ్బారెడ్డి ప్రభృతులతో వచ్చి ఆప్రదేశాన్ని చూడిపోయారు. ఏప్రెల్‌లోనే పనులు చేపడతామన్నారు; ఏప్రెల్ కూడా రెండురోజుల్లో పోతోతున్నది. రెండేళ్ళ తనపాలనలో జరిగిన అభివృద్ధినిగూర్చి రమేష్ రెడ్డి గొప్పగా చెప్పుకున్నాడు. కాని రెండేళ్ళ దీర్ఘకాలంలో ఇటువంటి వెనుకబడిన ప్రదేశాలపైన ఆయన దృష్టి పడలేదని, ఇటువంటి ప్రదేశాలలో అభివృద్ధి లేదనే వాస్తవాన్ని ఆయన గమనించాలి!

అంగవికలురకు వస్త్రదానం

కృష్ణంరాజు నెల్లూరు జిల్లా అభిమానుల సంఘం 20 తేది పొదలకూరురోడ్డులోని జి. ప్ర. ప హైస్కూల్లో హస్తళ్ళ

—కొరవ10వ పేజీలో

వచన కవితాభిమానులకు సరిక్రొత్త పుష్పగుచ్ఛం చల్లావారి 'శాంతిసూక్తం'!

ఇది 88 వచన కవితాఖండికలతో నిండినది. దీని కర్త ప్రముఖ సాహితీవేత్త, బహుగ్రంథకర్త, మధుర కామరాజు యూనివర్శిటీ ప్రొఫెసర్ శ్రీ చల్లా రాధాకృష్ణ శర్మ. కవికి యశస్సును, శ్రేయస్సునూ కలిగించడమేకాదు. లోకానికి శాంతినీ, సంతోషాన్నీ, సౌఖ్యాన్నీ కలిగిస్తూ, అంతరంగానికి ఆనందాన్నీ, సంస్కారాన్నీ కలిగించేదిగా వుండాలని గ్రంథకర్త భావించి, తన భావాలను ఈ వచన కవితలలో వ్యక్తంచేశారు. దేశం శాంతియుతంగా వున్నపుడే ప్రజలు సంతోష సౌఖ్యాలతో వుంటారు. శాంతి పథాన్ని కోరే వీరు తనకవితలలో, గాంధీ మహాత్ముని ఆశయాలనుకూడా మనసున వుంచుకొని 'శాంతిసూక్తం' రచించారు. వీరిరచన వీరిస్వభావంవలెనే శాంతిపథంలో నడిచింది. శాంతిని ప్రసరింపజేసింది. ప్రకృతిరామణీయానికి అక్షరరూపం కల్గించడానికి ప్రయత్నించానని, చెప్పదలచుకొన్న భావాన్ని సూటిగా పాఠకుని మనసులో నాటుకొనేవిధంగా సుందరంగా చెప్పడానికి యత్నించానని వారు చెప్పినారు. తాను అలంకారప్రియుడు అయినా వీలైనంతవరకు అలంకారాలను వెనుకకు నెట్టి, భావానికి ప్రాముఖ్యతనిచ్చి కవిత వ్రాశానని చెప్పిన వీరు ప్రశాంత గంభీరంగా, ఉరుకులుపరుగులులేని రచన చేశారు. మానవతావాదిగా, శాంతికాముకుడుగా, భావప్రధానుడుగా, లలితభాషలో తన భావాలను వెల్లడించారు శ్రీ శర్మగారు.

"హింసను మనసార ద్వేషించాలి,
శాంతిని నోరార భాషించాలి
అప్పుడే స్రవిస్తుంది అమృతం,
హరించిపోతుంది హాలాహలం"

> **శాంతి సూక్తం**
> రచయిత
> **చల్లా రాధాకృష్ణశర్మ**
> ప్రొఫెసర్ ఆఫ్ తెలుగు
> కామరాజ్ యూనివర్శిటీ-మధురై
> వెల: రు. 8-00 లు
> సమీక్షకుడు
> **సురభి నరసింహం**

అని శాంతిసందేశాన్ని అందించారు.

"కత్తుల కటార్లతో పండవు పంటలు,
తుపాకీ నినాదాలతో నిండవు పొట్టలు,
శాంతి క్షేత్రంలో శ్రమజీవులుదల్లితే
కనులవిందు చేస్తాయి సిరిసంపదలు"

అంటాడు వీరు.

'ఎన్నటికీ కాగూడదు ఏ మానవుడూ
తనదేశానికి చీడపురుగు'

— కొరవ 8 వ పేజీలో

వ్యవసాయంలో మనదేశ ప్రగతికి పట్టిన దర్పణం

ఢిల్లీ జాతీయ వ్యవసాయ ప్రదర్శనం

జి. దశరథరామయ్య బి. ఎ., బి. ఎల్.

భారతప్రభుత్వం ఢిల్లీలో నిర్వహించిన జాతీయవ్యవసాయ ప్రదర్శన, వ్యవసాయ రంగంలో మనంసాధించిన స్వయంసమృద్ధికి ప్రతిబింబంగా కన్పించింది. మార్చి 25 నుంచి ఏప్రెల్ 10 తేది వరకు ప్రగతి మైదానంలో జరిగింది ప్రదర్శన. కేంద్ర వ్యవసాయశాఖ దాదాపు 80 వేల చదరపు మీటర్ల సువిశాల ప్రదేశంలో ప్రదర్శనకు ఏర్పాట్లుచేసింది; మరొక 80 వేల చదరపు మీటర్ల విస్తీర్ణం పశుప్రదర్శనా క్షేత్రంగా వినియోగించారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు ఈ ప్రదర్శనలో పాల్గొన్నాయి. ఏ రాష్ట్రానికారాష్ట్రం విడివిడిగా స్టాల్స్ ఏర్పాటుచేశాయి. జాతీయస్థాయిలో వ్యవసాయ రంగంలో మన దేశం సాధించిన ప్రగతిని కేంద్ర వ్యవసాయశాఖ తన స్వంత స్టాల్‌ద్వారా వివరించింది. స్వాతంత్ర్యం వచ్చేనాటికి 40 మిలియన్ టన్నులుగా వుండిన మనవ్యవసాయోత్పత్తి 87-88 సంవత్సరంనాటికి 150 మిలియన్ టన్నులకు పెరిగిందట. అన్నే పండ్లు, కూరగాయలు, పశుసంపద, చేపలు, కోడిగ్రుడ్ల ఉత్పత్తిలో దేశంసాధించిన గణనీయ ప్రగతిని కళ్ళకు కట్టినట్లు ప్రదర్శించారు.

రాష్ట్రాల విషయంలో ఎవరికి ఎవరూ తీసిపోకుండా పోటీలుపడి స్టాల్స్ రూపొందించారు. ఈ పోటీలో కర్ణాటక రాష్ట్రం ప్రథమంగా రావడం విశేషం. అంత పెద్ద ప్రదర్శనలో ఒక దక్షిణాది రాష్ట్రం అత్యుత్తమ ప్రదర్శన బహుమతిపొందడం మాకెంతో ఆహ్లాదాన్ని కల్గించింది. కర్ణాటకలో లభించే 10 రకాల ఔషధ మొక్కలు ఈ రాష్ట్రం ప్రదర్శనలో చెప్పుకోదగినవి. తుంగభద్రాతీరంలో పండే ప్రతివస్తువునూ స్టాల్‌లో వుంచారు.

బంగారు పతకం రావడానికి కేరళ రాష్ట్ర ప్రదర్శన, కర్ణాటకకు ఏమీ తీసిపోలేదన్పించింది. అసలు స్టాల్ నిర్మాణమే ఒక రకమైన ప్రత్యేకతను సంతరించుకున్నది. మామూలు షామియానాలు కాకుండా, "మార్తాండవర్మ" కాలంనాటి గుహలను తలపింపజేస్తూ స్టాల్స్ నిర్మించారు. వాటి లోపలకు అడుగుపెడితే, చీకట్లు అవరించుకున్న కారడవిలోకి ప్రయాణంచేస్తున్న అనుభూతి కల్గుతుంది. ప్రగతి మైదానంలో వారు కృత్రిమ మహారణ్యం సృష్టించారనడం నిజం. ఈస్టాల్‌లో తమ వ్యవసాయ ప్రగతిని వివరించడంతో పాటు, స్వచ్ఛమైన మిరియాలు, లవంగాలు, ఏలకులువంటి సుగంధ ద్రవ్యాలను తక్కువ రేట్లకు విక్రయించడంతో కేరళ స్టాల్ ఎప్పుడూ జనసమ్మర్దంగా కన్పించింది. ఈ ప్రదర్శనకు ప్రశంసాపూర్వక సర్టిఫికేట్ బహూకరించారు.

ప్రదర్శనకు స్వాగతద్వారంవలె అమరిన స్టాల్ - మిజోరాంది. వారి రాష్ట్రంలో పండే అరటి, అనాస, బొప్పాయి, పర్లిగడ్డ, అల్లం పంటలను ప్రదర్శించారు. చేపల, పందుల పెంపకాన్ని వివరించారు. మణిపూర్ రాష్ట్రం 69 రకాల వరి పైరును ప్రదర్శించారు. ఇందులో 20 అధికదిగుబడిరకాలు; "గ్రామాలకు తరలండి" అనే నినాదంతో వారు సాధించిన ప్రగతిని సవివరంగా చూపారు. 21 రకాల వ్యవసాయ ఉపకరణాలనూ స్టాల్‌లోవుంచారు.

హిమాచల్‌ప్రదేశ్ ప్రదర్శనలో సహజంగానే ఆపిల్‌పండ్లు విరివిగా కన్పించాయి. సోయాబీన్‌కూడా వారు అధికంగా పండిస్తారట.

హరియానా, పంజాబ్ రాష్ట్రాల ప్రదర్శనశాలలను వారి వ్యవసాయ విశ్వవిద్యాలయం రూపొందించింది. హరియానాలో విశేష ఆకర్షణ 870 బసుమతి రకం బియ్యం. ఇవి మంచి సువాసనను వెదజల్లుతున్నాయి. 145 రోజులపంట; హెక్టారుకు 2500 కిలోల దిగుబడినిస్తుంది; ఒక ఎకరాకు 10నుండి 12కిలోల విత్తనం చాలునట; పైరుఎత్తు ఐదడుగులు. ఇది ఎగుమతికి మార్కెట్ వున్నపంట. అందువల్ల తమిళనాడు రైతులు తమ రాష్ట్రంలో ప్రయోగాత్మకంగా సాగుచేయబోతున్నారు. హెచ్. కె. ఆర్. 120 అనే మరొకరకం బసుమతి హెక్టారుకు 6800 కిలోల దిగుబడి నిస్తున్నదట.

సిక్కిం రాష్ట్రం ప్రదర్శనశాలను రోజాపూలు, గ్లాడియోలిపూల గుత్తులతో శోభాయమానంగా అలంకరించారు. వీరి రాష్ట్రంలో నీటి గాట్టాలుగా వాడుకోదగిన వెదురు పండుతుందట ఒక్కొక్క గడ వ్యాసం నాలుగైదంగుళాలు వుంటుంది. రెండునుంచి నాలుగేళ్ళ పనిచేస్తుందట.

వీరి ప్రదర్శనలో మరొక విశేషం బరేళ్ళ బ్రతికే టమోటో చెట్టు. ఆరడుగుల ఎత్తువుంటి ఇది. 10 సంవత్సరాల జీవిత కాలం కల్గి, ఏడాది పొడుగునా అర అంగుళం సైజు కాయలుకాసే మిరపచెట్లు మమ్మల్ని బలే ఆకర్షించింది.

ఒరిస్సా ప్రదర్శనలో జగన్నాథునిరథం మనకు స్వాగతంచెప్తుంది, ప్రక్కనే సుభద్ర, బలభద్రులతో కొలువుదీరిన జగన్నాథస్వామిదర్శనమిస్తారు. ఈప్రదర్శనచూసిన వారికి ఒరిస్సావెనుకబడినరాష్ట్రమంటేనమ్మబుద్ధికాదు. ఒరిస్సా ప్రభుత్వంలో రిటైరైన వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ మహాపాత్ర ఒక వేరుసెనగపప్పు తీసే యంత్రం తయారుచేసి, ప్రదర్శిం

—కొరవ 11వ పేజీలో

తెలుగు గంగ అవినీతి పాపం పండిందా?

తెలుగుగంగ పథకాన్ని పట్టి పీడిస్తున్న అవినీతి పాపం బద్దలౌతున్నట్లు కనిపిస్తున్నది. సోమశిల ప్రాజెక్టులో రెండు కోట్ల రూపాయల కల్పిత బిల్లుల గుటకాయ స్వాహా జరిగిందన్న ఆరోపణపై విజిలెన్సు శాఖ జరిపిన దర్యాప్తులో తెలుగుగంగ ప్రాజెక్టులోని పలు అవినీతి కుంభకోణాలు బయటపడనున్నట్లు తెలుస్తోంది. ఫలితంగా దాదాపు 28 మంది వివిధ స్థాయిలలోని ఇంజనీర్లను సస్పెన్డ్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది.

సోమశిల ప్రాజెక్టుకు 1988 మార్చిలో కరువు నివారణ గ్రాంట్లనుంచి రెండుకోట్ల రూపాయలు కేటాయించారు. అయితే ఆ నిధులను ప్రాజెక్టు ఉపయోగానికి కాకుండా తమకు నమ్మకమైనవున్న కాంట్రాక్టర్ల ప్రయోజనానికి వినియోగించారు అధికారులు. ఈ నిధులకు సరిపడా చిన్నచిన్న పనులను సృష్టించి, నామినేషన్ల క్రింద పంపకం పెట్టి, బుక్ మాపిన్‌గా పనులు చేయించి అధికశాతం గుటకాయస్వాహా చేశారు.

ఈ దుర్వినియోగంపై 1988 మే 20 తేది సంచికలో ఒక దినపత్రిక సవివరమైన వార్త ప్రచురించింది. వెంటనే అప్పటి సూపరింటెండింగ్ ఇంజనీరు, అప్పటి చీఫ్ ఇంజనీరు శ్రీ నారాయణరాజు పత్రి

> **రెండుకోట్ల గుటకాయస్వాహాలో 28 మంది ఇంజనీర్ల ఉద్యోగాలు గోవిందాయ స్వాహా!**

కలవారిని పిల్చి, ఈ ఆరోపణ అబద్ధమని చెప్పారు. అయినా, కొన్ని దినపత్రికలు ఈ వార్తను అనర్హాలుగూడా ప్రకటించాయి. పత్రికలలో ఇంత విస్తారంగా రావడంతో ప్రభుత్వం విజిలెన్స్ దర్యాప్తుకు ఆదేశించింది. అప్పటి చీఫ్ ఇంజనీర్ ఒకరు రోషకులవల్ల పలు పనులను స్వయంగా చూశారు. సైట్లలోనికి ఆకస్మికంగా వెళ్ళారు. ఒక దానికి తిక అధికారులు బ్యయంకూడా వెళ్ళింది.

చీఫ్ ఇంజనీర్‌గారు తన నివేదికలో దుర్వినియోగం జరిగిందన్న వార్తలు నిజం కావచ్చుననే సందేహం వ్యక్తంచేశారట. దీనిపై సమగ్ర దర్యాప్తు జరపాలనికూడా ఆదేశించారట. ఈ దుర్వినియోగం జరో పణలు వచ్చే నాటికి సూపరింటెండింగ్ ఇంజనీర్‌గా వుండిన శ్రీ నారాయణరాజు ఇప్పుడు అదేస్థానంలో చీఫ్ ఇంజనీర్‌గా వున్నారు. పైగా ఆయన ప్రభుత్వంలో అత్యంత పలుకుబడి కల్గినవ్యక్తి. ముఖ్యమంత్రి అంతటివాడినే సమ్మోహితుడ్ని చేసిన నేర్పరి. ఆయనంతటివారు ఉన్నతస్థానంలో వున్నంతకాలం తనను ఏ విజిలెన్స్ దర్యాప్తులూ ఏమీచేయలేవన్న ధీమాతో వుండినారు ప్రాజెక్టు ఇంజనీర్లందరూ.

కాని హఠాత్తుగా పరిస్థితి మారిపో యింది. హైదరాబాదు కార్యాలయాలలో క్రిందిస్థాయి అధికార్ల పలుకుబడులు, పరిచయాలతో నిమిత్తంలేకుండా రెండు కోట్ల స్వాహాతో సంబంధంకలిగిన 28మంది ఇంజనీర్ల ఉద్యోగాలకు ఎసరుపెట్టే ఫైళ్ళు తయారై పోయాయి. ఆఖరి నిమిషంలో విషయం గ్రహించిన చీఫ్ ఇంజనీరుగారు ఆఘమేఘాలమీద రాజధానికి పయనమై పోయారు; పలువురు ఇతర అధికార్లు కూడా తమతమ స్థాయిలలో తమ రక్షణకు మార్గాలు వెతుక్కోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారు.

అదిట్లావుంటే రెండుకోట్ల పనులకోసం విజిలెన్స్ అధికారులు దిగబోగడంతో, తెలుగుగంగలోని అవినీతి తొంగ అంతా కదలివచ్చిందట. మెకానికల్ డివిజన్ గోల్మాలు వెలికి తీయగల్గారట. ★

నెల్లూరు నగరాలంకరణకు ఐదుకోట్లు ఖర్చుచేస్తారట!

నెల్లూరు మునిసిపాలిటీకి 9 కోట్ల 67 లక్షల 18 వేల 820 రూపాయల ఆదాయం వస్తుందన్న అంచనాతో 1989-90 బడ్జెట్‌ను తయారు చేశారు. ఖర్చు రూ. 9,82,01,686 లు; మిగులు రూ. 85,11,784 లు, గత సంవత్సరం కంటె కోటి 26 లక్షల రూపాయల అదనపు ఆదాయం లభిస్తుందని ఊహిస్తున్నారు.

ఇందులో ఆస్తి, వృత్తి, కొళాయిలు వగైరా పన్నులద్వారా 2కోట్ల 19 లక్షలు; బాడుగలద్వారా 28 లక్షలు; లైసెన్సు, బిల్డింగుఫీజులు వగైరాలద్వారా 21 లక్షలు, ప్రభుత్వం నుంచి వచ్చే గ్రాంట్ల ద్వారా దాదాపు 8 కోట్లు; వినోదపు పన్ను కోటి వస్తాయని అంచనా. దాదాపు 8 కోట్ల 87 లక్షలున్న ఈ ఊహాజనిత ఆదాయంలో 2 కోట్ల 68 లక్షలు జీతాలకు సరిపోతుంది. అభివృద్ధి కార్యక్రమాలకు 5 కోట్ల 25 లక్షలు వెచ్చిస్తామని చెప్తున్నారు. నెల్లూరు వంటి చిన్నపట్టణంలో రోడ్లు, లైట్లు, కాలువలు వగైరాలకు ఒక్క ఏడాదిలో ఐదు కోట్లు ఖర్చు పెట్టడమంటే ఆషామాషీ విషయంకాదు. అందులో అధికార్ల పర్సంటేజీలు, కాంట్రాక్టర్ల లాభాలుపోను సగం సొమ్ము వాస్తవంగా ఖర్చుపెట్టినా జరిగినా టౌనుపరిస్థితి ఊహించనంతరీతిలో మెరుగుపడుతుంది.

అయితే ఇంతడబ్బు ఒక్కసారి ఎక్కడనుండి తెస్తారు అన్నదే ప్రశ్న. గతసంవత్సరం ఈ అభివృద్ధి పద్దుక్రింద పెట్టిన ఖర్చు 3 కోట్లు మాత్రమే. దానికి, ఈ ఏడాదికి పెరిగినవ్యయం రెండుంపాతిక కోట్లు. ఈ దామాషాలో మునిసిపాలిటి ఆదాయం పెరగకపోవడమటుంచి, తగ్గడం

అంకెల్లో కాదు, పనుల్లో చూపాలి పని!

విశేషం. గత ఏడాది పన్నులద్వారా 2 కోట్ల 62 లక్షలు వస్తే, ఈ ఏడాది అంచనా 2 కోట్ల 18 లక్షలే; లీజులలోను లక్ష 10 వేలు తగ్గింది; వినోదపు పన్ను 5 లక్షలు అదనంగా చూపారు. ప్రభుత్వంనుంచి వస్తాయనుకున్న గ్రాంట్లు, అప్పులుమాత్రం కోట్లరూపాయలు అదనంగా చూపారు. ఇది పూర్తిగా ఊహాజనితమైన ఆదాయం. తెలుగు గ్రామీణక్రాంతిపథకం క్రింద 8 లక్షలు అంచనా. అసలా పథకమే నిల్చిపోయిన విషయం మర్చియిపో సట్లున్నారు; పరిసరాల అభివృద్ధి పథకం క్రింద గత రెండేళ్ళనుంచి ప్రభుత్వం చిల్లిగవ్వఇవ్వలేదు. ఐనా 10 లక్షలైనా వస్తుందని ఆశ అట; కౌన్సిల్ ఏర్పడినతర్వాత కొత్త షాపురూములు కట్టలేదని చెప్తూనే ప్రభుత్వంనుంచి 20 లక్షల అప్పు, గ్రాంటుకు అవకాశం కల్పించారు. అన్నే ఇతర పద్దులుకూడా! రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతమున్న క్లిష్టపరిస్థితులలో కోటి చిల్లర గ్రాంటు రావడం సాధ్యమా? వాటి నాధారంచేసుకుని కాకుల లెక్కలు వేసుకోవడం సమంజసమా? ఈ ఊహంతో చేస్తామనిచెప్పిన పనులు చేయలేకపోతే, సంవత్సరం ఆఖరున ప్రజలకు ఏమిసమాధానం చెప్పాలో, ఛైర్మను, కమీషనరు ఇప్పటినుంచే ఆలోచించిపెట్టుకోవడం మంచిదేమో!

ఇక పద్దుల వివరం విడివిడిగా చూస్తే రోడ్లకు కోటి 90 లక్షలు కేటాయించారు. గత ఏడాది కంటే 70 లక్షలు అదనం. ఈ డబ్బుతో పాతరోడ్లు ఎన్ని పూర్తి చేస్తారో, కొత్తగా ఎన్ని రోడ్లు, ఎక్కడెక్కడ వేస్తారో బడ్జెట్ ఎస్టిమేట్ లో చూపలేదు. రమేషరెడ్డి ఒప్పుకోకపోవచ్చు కాని, గత రెండేళ్ళలో నెల్లూరు టౌనులో రోడ్ల పరిస్థితి అధ్వాన్నం నుంచి మహా అధ్వాన్నం స్థితికి దిగజారిపోయాయన్నది వాస్తవం. గత ఏడాది కోటి 22 లక్షలు రోడ్ల కోసం వెచ్చించినట్లు కాగితంపై చదువుతుంటే ఘనంగా అనిపిస్తుంది కాని, వాస్తవంలో పౌరులకు ఆతేడా తెలియడం లేదు. టౌనులో ఏరోడ్లు బాగున్నాయి. ఏవి బాగాలేవు అని ఇప్పుడు చర్చించుకోవడం అనవసరం; అన్నిటి పరిస్థితి ఒకటేకాబట్టి అందువల్ల ప్రయోజనం వుండదు. ఛైర్మన్‌గారు టౌనులో రోడ్లపై

-తరువాయి 7వ పేజీలో

జిల్లావార్తలు ▲ ▲

డాక్టర్ వ్యాఘ్రేశ్వరునికి సత్కారం

గూడూరు శ్రీ షిర్డీసాయిబాబా మందిరంలో 28 తేది రోటరీక్లబ్ అధ్వర్యంలో డాక్టర్ వ్యాఘ్రేశ్వరుని సన్మానసభ జరిగింది. సభను రోటరీక్లబ్ అధ్యక్షుడు శ్రీ నాగరాజశర్మ అధ్యక్షతవహించారు. నెల్లూరుజిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ గౌతమ్‌కుమార్ మాట్లాడుతూ డాక్టర్ వ్యాఘ్రేశ్వరుడు సుమారు రెండులక్షల మందిని పరీక్షించి, 80 వేలమందికి ఆపరేషన్లుచేసి పోలియో వ్యాధిగ్రస్తులైనవారికి ఎనలేని సేవచేశారని ప్రశంసించారు.

గూడూరు సబ్‌కలెక్టర్ శ్రీ పతీష్ చంద్ర ప్రసంగిస్తూ గూడూరుటౌనులో తిరుమల-తిరుపతి దేవస్థానంవారు కల్యాణమండపానికి 8 లక్షల ఖర్చుఅవుతుందని, అందులో మూడవవంతుగా 2 లక్షలరూపాయలు స్వచ్ఛంద సేవాసంస్థలుగాని భరిస్తే వెంటనే కల్యాణమండపం నిర్మిస్తారని అన్నారు కాబట్టి స్వచ్ఛంద సేవాసంస్థలు ముందుకువచ్చి గూడూరులో కల్యాణ మండపం నిర్మించేందుకు సహాయపడాలని విజ్ఞప్తి చేశారు.

గూడూరు డి. ఎస్. పి. శ్రీ బి. వి. రమణకుమార్, డాక్టర్ సి. ఆర్. రెడ్డి తదితరులు ప్రసంగించారు. డాక్టర్ సి. ఆర్. రెడ్డి సోదరులు డాక్టర్ వ్యాఘ్రేశ్వరుని ఘనంగా సత్కరించారు. డాక్టర్ వ్యాఘ్రేశ్వరుడు సన్మానానికి కృతజ్ఞత తెలియజేస్తూ, వికలాంగులసేవయే మాధవసేవ-అని, వకూడదనే పోలియో వ్యాధినికూడా నిర్మూలించవచ్చునని, ప్రపంచంలో వివిధదేశాలలో పోలియో వ్యాధి సోకకుండా వుండేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు.

మర్రిపాడు మండలం సర్వసభ్య సమావేశం

మర్రిపాడు మండలం ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం 19 తేది జరిగింది. సభను మండల అధ్యక్షుడు శ్రీ ఎం. వి. నారాయణరెడ్డి అధ్యక్షించారు. మర్రిపాడు మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించినా ఇంతవరకు ప్రభుత్వం ఎలాంటి నిధులు అందజేయలేదని పలువురుసభ్యులు విమర్శించారు. ధర్మారావు చెరువుపల్లె నుండి వెగళ్ళపాడు వరకు, కోనసముద్రం నుండి కంపసముద్రం వరకు తదితర 58 గ్రామాలలో కరువు విలయతాండవం చేస్తున్నదని మండల వైస్ ప్రెసిడెంట్ శ్రీ డి. కృష్ణారెడ్డి అన్నారు.

నీటి ఎద్దడిని తొలగించేందుకు మండలానికి ఒక్కొక్క పంచాయతీకు 2 బోర్లు వంతున 24 పంచాయతీలకు 48 మంది

-తరువాయి 10వ పేజీలో

నెల్లూరు గుసగుసలు

విశ్లేషకుడు

రామనారాయణ రెడ్డి

రోడ్లమంత్రి శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి 27 తేది హెలికాప్టర్‌లో హైదరాబాదు వెళ్లారు. రెండు రోజుల పర్యటన కోసం ఆయన నెల్లూరు జిల్లాలో కావలినుంచి తడవరకు తిరిగారు.

రామనారాయణరెడ్డి మంత్రిగా మొదటి సారి నెల్లూరు వచ్చినప్పటికి, ఇప్పటికి ఎంతో తేడా కన్పించింది. పత్రికలలో "కుర్రకారునకు" పోవడం వల్ల, మంత్రిత్వపు హుందాతనం మాటలో, నడకలో ప్రతిఫలింప చేయగల్గుతున్నారు. అధికారులపై ఆజమాయిషీ సైతం మెరుగు పడినట్లుంది.

ఈ పర్యటనల పర్యటన విశేషాలు చాలానే వున్నాయి. ఇంతటి విస్తారమైన పర్యటన విశేషాలు ఇవ్వటానికి వారపత్రికలకు అసాధ్యమైపోతుంది. ఈ పర్యటనలో అత్యంత విశేషమైనది - రామనారాయణ రెడ్డి ఇచ్చిన విందు. 26 తేది రాత్రి వి ఆర్ హైస్కూలులో రాలా ఘనమైన విందే ఏర్పాటైంది. తెలుగుదేశమే కాకుండా, అన్ని పార్టీలవారినీ పిల్చారు. జెడ్ పి ఛైర్మన్ పదవికి పోటీగా జరిపారన్న వాదనను మంత్రిగారు తిరస్కరించినా - ఆ జన సందోహం ఆనం వర్గ బలప్రదర్శనగానే కన్పించింది.

రామనారాయణరెడ్డి తిరిగి 8 తేది తిరిగి నెల్లూరు వస్తున్నారు. జిల్లా కూడా, ఇప్పటికే, కావలి, నాయుడుపేట, వెంకటగిరి, కోవూరు, ఉదయగిరి, రాపూరు, వగైరా గ్రామాలన్నింటిలో కార్యక్రమాలున్నాయి. 8 తేది ఉదయం తిరుపతి మీదుగా బెంగళూరు వెళ్తారు.

పత్రికలలో రాస్తారోకో!

కర్నాటకలో ప్రెసిడెంటు పాలనకు నిరసనగా తెలుగుదేశం, సి. పి. ఎం., బి.జె.పి. లు 27 తేది రాస్తారోకో ప్రదర్శనం జరిపాయి. పత్రికలలో వార్తలు బొమ్మల రూపంలో కనపడినంతగా నిన్న ప్రత్యక్షంగా కనపడలేదు. అక్కడ హడావుడి కొంత సేపు ట్రాఫిక్కును ఆపడం తప్ప, మరేమీ లేదు. నెల్లూరులో ఛైర్మన్ రమేష్ రెడ్డి, జిల్లా తె. దే. అధ్యక్షుడు ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు. గూడూరు, కావలిలో కూడా ఇదేవిధంగా జరిగింది.

ఇది మొక్కుబడిగా, లాంఛనంగా జరిగింది కాబట్టి, ప్రజల స్పందనలేదు కాబట్టి ఎటువంటి దుస్సంఘటనా లేదు.

ఇంటర్వ్యూల గోల్మాల్

ఫార్మసిస్టులు, మల్టీపర్పస్ హెల్త్ వర్కర్లు, జిల్లా ప్రజాపరిషత్ అటెండర్ల పోస్టులకు 25, 26 తేదీలలో జరిగిన ఇంటర్వ్యూలలో పెద్ద గోల్మాలు జరిగినట్లు వదంతిగా వుంది. పర్సెంటేజీ సిఫార్సు వున్నవారికే పోస్టింగులిచ్చారట!

ఎక్కడ ఎప్పుడు ఇంటర్వ్యూలు జరిగినా, వాటిపై అపోహలు, ఆరోపణలు సాధారణమైపోయాయి. ఏది వాస్తవమో, ఏది అవాస్తవమో తెలుసుకొనేదెట్లా?

డి.పి.ఆర్.ఓ. ఆఫీసు

జిల్లా పౌరసంబంధాల శాఖ నుంచి పత్రికా వార్తలు ప్రతిరోజు ఎప్పటి నుంచో సేకరిస్తూ వుంటున్న ప్రతి ఆఫీసు వుంటది. అయితే దాని గుంపు కొన్ని ముఖ్యమైన వార్తలను సకాలంలో తెలియజేయకపోవటం బాధాకరంగా వుంటుంది. అనుభవంతో చెప్తున్న మాట ఇది. ఈ విషయం వెంకటరత్నం గారికి స్వయంగా కూడా తెలియని కాని మార్పు లేదు. కార్యాలయం ఎవరో ఒకరు సంతకం పెట్టడానికి అంత ఇబ్బందేమిటో!

అసలు వార్తలకు సంబంధించి కూడా డి.పి.ఆర్.ఓ. శాఖ అధికారులను సక్రమంగా, సంతృప్తికరంగా నిర్వర్తిస్తున్నారా అనే అభిప్రాయం కూడా వుంది. గమనించండి!

సెటిల్మెంటు ఆఫీసు

అది ఆఫీసుగాదని, దాన్ని బందెల దొడ్డి అనో, కూరగాయల మార్కెట్ అనో పిలవడం సరిగావుంటుందని ఒకరు వ్రాస్తున్నారు. ఆఫీసరుగారు మంచివారైనందువల్ల, గుర్రాలు మూడు కాళ్లతో నడుస్తున్నాయని ఆ పిర్యాది అభిప్రాయం.

విచారించి కృపచేయకోరినదే దీనిపైన వ్యాఖ్యానించలేము.

నిర్మల దక్షిణ్

నిర్మలా రెస్టారెంట్ ద్వారా మద్రాసులో నెల్లూరు భోజనం ఆమోఘ రుచిని అద్భుతమైన వ్యాపారంగా మల్చుకున్న ఈశ్వరరెడ్డి, గోపాలరెడ్డిలు - ఇప్పుడు పాండీ రోడ్డులోని అదే కాంప్లెక్సులో

-కారవ 7వ పేజీలో



జి. ప్ర. ఇన్‌చార్జి ఛైర్మన్ శ్రీమతి నాగేశ్వరి

జిల్లా ప్రజాపరిషత్ ఛైర్మన్ శ్రీ నేలనూరు నరసింహారెడ్డి విదేశయాత్రకు పోతూ 26 తేది ఛైర్మన్ విధులు వైస్‌ఛైర్మన్, పరికుంటపాడు మండలాధ్యక్షురాలు శ్రీమతి సుందర నాగేశ్వరికి అప్పజెప్పిపోయారు. శ్రీమతి నాగేశ్వరి ఛైర్‌పర్సన్‌గా జూన్ 30 తేది వరకు వ్యవహరిస్తుంది. బాధ్యత పెద్దది; దానిని సక్రమంగా, సర్వప్రియంగా నిర్వహించి ఆమె మంచిపేరు తెచ్చుకోవాలని మా ఆకాంక్ష.

రెండేళ్ళపాటు రాజకీయాలలో మునిగి తేలిన శ్రీ నారసింహారెడ్డి ఆటవిడుపుగా భార్య సహితంగా అమెరికా వెళ్లిపోయారు. అక్కడ ఆయన కుమారుడు డాక్టర్ వెంకటరమణారెడ్డి వైద్యశాస్త్రంలో

కారవ 7వ పేజీలో



శ్రీరంగనాథ పరబ్రహ్మణేనమః
శ్రీమతే రామానుజాయనమః

శ్రీ రంగనాథస్వామివారి ఏకోత్తర (1001) సహస్ర కలశాభిషేక మహోత్సవ

ఆహ్వానము

— కార్యక్రమము —

8.5.89 సోమవారం సా॥ 5 నుంచి 9 వరకు	అంకురార్పణము, రక్షాబంధనము, అగ్నిప్రతిష్ఠ, అధివాస హోమము, కలశ హోమములు, పూర్ణాహుతి, ప్రాయశ్చిత్త హోమము.
9.5.89 మంగళవారం ఉ॥ 6 గంటలకు 8 గంటలనుండి	పినాకినీనది నుంచి శ్రీస్వామి వారికి అభిషేక తీర్థము తెచ్చేపు చేయుట చందాదారుల గోత్రనామములతో మహాసంకల్పము
ఉ॥ 9 గంటలకు	కళారాధన
ఉ॥ 11 గంటలకు	శ్రీ స్వామివారికి ఏకోత్తర (1001) సహస్ర కలశాభిషేకము (తిరుమంజనము)
సా॥ 4 గంటలకు	తీర్థప్రసాద వినియోగములు

— ఉభయకర్తలు —

చందాదారులు

సూచన: రశీదుదగ్గరవుంచుకొని చూపించి ప్రసాదములు తీసుకొనవలయును.

— ఇట్లు —

కార్యకర్తలు, కార్యనిర్వహణాధికారి.

బడ్జెట్

(8వ పేజీ తరువాత)

[illegible] సమ్మగ [illegible]. వెరిక [illegible] అధికారం, [illegible] కార్పొరేషన్ వేయాలి, [illegible] [illegible] అనే [illegible] [illegible]. ప్రాంతాలకు [illegible] [illegible] పరిస్థితి [illegible].

[illegible] ముఖ్యమైనది రోడ్లవెడల్పు కార్యక్రమం. దర్గామిట్ట ఎం. జీ. బ్రదర్స్ కార్యాలయం నుండి, అన్నమయ్య [illegible] అండర్ బ్రిడ్జి వరకు [illegible] ఇప్పటికై పోయింది. మద్రాసు [illegible] [illegible] సెంటర్లో [illegible] [illegible] [illegible] [illegible] [illegible] రోడ్లను [illegible] వెడల్పు [illegible] [illegible] వెయ్యిడంతాలు వెల్లించుకుంటారు.

[illegible] పారిశుద్ధ్య పనులకు బడ్జెట్ [illegible] [illegible].

శ్రీ రంగనాథ పరబ్రహ్మణేనమః
శ్రీమతే రామానుజాయనమః

శ్రీ రంగనాథస్వామివారి పుష్పపల్లకి మహోత్సవ

ఆహ్వానము

9-5-89 తేది మంగళవారము కార్యక్రమం

9-5-89 ఉ॥ 8 గంటలకు	శ్రీ రామానుజులువారికి గొడుగులఉత్సవం
ఉ॥ 6-30 నుండి 7 గంటలవరకు	మంగళా శాసనము
7-30 గంటలకు	శ్రీ రంగనాథస్వామివారు అభిషేకమునకు వేంచేయుట
సా॥ 6 నుండి 8	కుమారి లక్ష్మీశర్మగారిచే భరతనాట్యము
8 నుండి 9-30	దేవరాజులు అండ్ పార్టీవారిచే నాదస్వర ఆస్థాన కచ్చేరి
9-30 నుండి 11	కోవూరు జరుగుమల్లి వెంకయ్య అండ్ పార్టీవారిచే ఆస్థాన బ్యాండుకచ్చేరి
రాత్రి 11 గంటలకు	శ్రీ రంగనాథస్వామివారికి పుష్పపల్లకి మహోత్సవము జరుగును. శ్రీ రామానుజులు వారికి విశేష పుష్ప అలంకారంతో

— ఉభయకర్తలు —

మాగుంట సుబ్బరామరెడ్డిగారు, సుధాకరరెడ్డిగారు,
శ్రీనివాసులురెడ్డిగారు

— ఇట్లు —

కార్యనిర్వాహణాధికారి.

రోడ్లప్రక్క [illegible], బెల్లా, చిరాకం, [illegible] మరికి తొలగించడంతో మున్సిపాలిటీ పరిస్థితి విక్షణ [illegible] నెల్లూరు [illegible] [illegible] నియంగా మారి పోయింది. [illegible] కర్తవ్యం [illegible] అయినా, [illegible] నిర్మూలనకు కొత్త వాహనాలు కొనుగోలు చేయడం, వున్న వాటిని సక్రమంగా వాడడం అవసరం. ట్రాక్టర్ [illegible] ఏటా లక్షల రగ చేసేకంటే, ఆ డబ్బుతో టిప్పర్లవంటి చిన్న వాహనాలైనా కొనడం మంచిది కాదా?

కొత్త కూరగాయల మార్కెట్ నిర్మాణానికి బడ్జెట్లో ప్రస్తావనచేశారు. ఎ. సి. కూరగాయల మార్కెట్ కొన్ని ఎంతకాలం నెల్లూరుపౌరులకు పరిశ్యనుంచి ఈ ప్రతిపాదనను అమలుచేయలేకపోవడం సిగ్గుపడాల్సిన విషయంకాదా?

మంచినీళ్ళకు మాత్రం దాదాపు కోటి రూపాయలు కేటాయించారు. లైట్లకు 89 లక్షల ఖర్చుచూపారు. ఈ రెండింటి విషయంలో మునిసిపాలిటీ మునుముగానే పని చేస్తున్నదని చెప్పాలి. ఈ కోణంవరకు బఫర్లలో ఎక్కడా మంచినీళ్ళ కరువు లేదు. సోమశిల ప్రాజెక్టు చేసిన పుణ్యం కొంత వున్నప్పటికీ, రమేష్‌రెడ్డి మునంగా చెప్పుకోదగిన విజయమే. మంచినీటి కరువు నివారణ.

నెల్లూరు మునిసిపాలిటీకి సూరేళ్ళునిండి ఐదారేళ్ళు గడిచాయి. కాని ఏందువల్లనో శతవార్షికోత్సవాలు జరపడంలో గర శ్రేణ్ను, ఇప్పటి శ్రేణ్ను కూడా శ్రద్ధ చూపడంలేదు. శతవార్షికోత్సవమనేది ఒక చారిత్రక ఘటన. ఒక పురపాలక సంఘం ప్రజాసేవలో నూరేళ్ళువయస్సు నార్జించడమనేది ఆషామాషీ విషయంకాదు. రమేష్‌రెడ్డి నెల్లూరీయులు చిరకాలం చెప్పుకొనే రీతిలో ఈ వార్షికోత్సవ సంబరం జరిపించడం అవసరం. ఇంతటి అదుదైన అవకాశం అందరికీ దొరకదు కదా! ★

జీ. ప్ర. ఛైర్మెన్

(8వ పేజీ తరువాత)

వున్నతవిద్య నభ్యసిస్తున్నారు; ఆయన భార్య డాక్టర్ శ్రీలత వున్నతవిద్య పూర్తి చేసుకొని, వుద్యోగంలో వున్నదట. నారసింహారెడ్డి అక్కడనుంచి యూరపుదేశాలు, అమెరికాలో వినోదవిహారంచేసి జూలై 20 నాటికి నెల్లూరు చేరుతారట. నారసింహారెడ్డికోడలు ఆయన రెండవ కుమారుడు, ఇంజనీరింగు పట్టభద్రుడు రామిరెడ్డికూడా పోయారట. అమెరికాలో వున్నత విద్యావకాశాల అన్వేషణ ఆయనపోవుకు కారణం.

నెల్లూరుముచ్చట్లు

(8వ పేజీ తరువాత)

నిర్మల దశిత్ అనే లాడ్జి ప్రారంభించారు. రమ మిత్రుడు రామనారాయణరెడ్డి దీని ప్రారంభిం [illegible].

నిర్మల దశిత్ మద్రాసులోకి పేర్కొన్న [illegible] [illegible] కావాలని మా ఆకాంక్ష.

ప్రమాదపు చాపులు

దర్గామిట్ట అంబేద్కర్ భవనంవద్ద 23 తేది రెండవ నంబరు లోకాంపు ప్రర్డుకోవడంతో కె. శీలమ్మ అనేయువతి మృతిచెందింది. ఆమె దర్గామిట్ట మండలం తిమ్మప్ప పాలెం గ్రామనివాసి. పెద్దాస్పత్రికి చికిత్సకోసమై వచ్చి, ఇంటికి పోయేందుకు రోడ్డు దాటుతుండగా ఈ ప్రమాదం జరిగింది. లోకాంపు డ్రైవర్ పి. శ్రీనివాసులును అరెస్టుచేసి 4వ టౌన్ సబ్ఇన్స్‌పెక్టర్ శ్రీ వరాల్‌ఖాన్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

• • •

కోవూరుమండలం జనరుకు సెంటర్ దగ్గర బొంబాయిరోడ్డుపై 26 తేది ఉదయం 7 గంటల సమయంలో రమిళనాడు కుంచి విజయవాడ వెళ్ళే టిఎంజి 1144 నెంబరు లారీ అక్కడే నిలిచివున్న కోవూరు సాలు దింపులకు చెందిన ఎస్.కె. ఖాదర్(60)ను ఢీకొన్నది. ఖాదర్ అక్కడికక్కడే మరణించారు. ఈ ప్రమాదంలో ఆ క్కడ వున్న 8 సైకిళ్ళు, ఒక చేప్పుల దుకాణం, ఎలక్ట్రిక్ స్తంభం ధ్వంసం అయ్యాయి.

శివారెడ్డి పద్యాలు

శివారెడ్డి పద్యాల్లో ముద్రారాక్షసాలు వుంటున్నాయని, ఎతిగణాలు తప్పిపోతున్నాయని సాహితీప్రియుడైన డాక్టర్ ఎల్. చెన్నయ్యగారు వ్రాస్తున్నారు.

డాక్టరుగారూ! రాక్షసముద్రణం వుంటే అది మా పొరపాటు; తప్పులు దొర్లకుండా ప్రయత్నిస్తాము. ఎతులు గణాలపట్ల శివారెడ్డిగారికే అంత పట్టింపులేదు; సరదాకోసం ఒక్కోసారి తెలిసి కావాలని స్వస్తి చెప్తుంటారు. మీ సూచన ఎటూ ఆయన దృష్టికి పోతుంది!

మరణం

కోవూరుతాలూకా పాళ్లపల్లి ధూస్వామి కీ. శే. అడపాల కృష్ణారెడ్డిగారి అర్ధాంగి; వున్నమాట వున్నట్లు మాట్లాడే నిష్కపటి, దేశీయ గీతాల పంటి పాత భూస్వామ్య వాసనలులేని సుసంస్కారిణి శ్రీ అడపాల శ్రీనివాసదేవకుమారరెడ్డి తల్లి శ్రీమతి దుర్గమ్మ (కనకమ్మ) స్వల్ప అస్వస్థతతో 24 తేది దివంగతురాలైంది. ఆమెకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు వున్నారు.

దేవకుమారరెడ్డికి, వారి కుటుంబానికి మా సంతాపం తెలియజేస్తున్నాము.

నీటిమట్టం

సోమశిల (24-4-89)
0.77 టి. ఎం. సి. (239-87 అ.)
క్రిందకు విడుదల 116 క్యూ.

కనిగిరి రిజర్వాయరు	15.20 అ.
నెల్లూరు చెరువు	12.40 అ.

నెల్లూరు బజారు

మొలగొలుకు (పాతవి) పుట్టి	2100.00
,, (క్రొత్తవి)	1900.00
బి. ఆర్. 20 (క్రొత్తవి)	1750.00
మొలగొలుకు బియ్యం.	
(పాతవి) (70 కి)	360.00
,, (క్రొత్తవి) ,,	270.00
బంగారు నవర (8 గ్రా.)	2480.00
వెండి 10 గ్రా.	68.00

అమ్మబడును

నెల్లూరు దర్గామిట్ట నేతాజీ నగర్లో 102 అంకణముల స్థలంలో, రెండు కోళ్ళ ఫారం షెడ్లు, బావి మరియు చిన్నరేకుల ఇల్లు, స్టోర్‌రూమ్ కలిగినది అమ్మబడును.

వి. వసుంధరాదేవి
26/149, నేతాజీనగర్
పొదలకూరు రోడ్డు, నెల్లూరు-4

ప్రకటన

మా కక్షిదారులైన 1) కత్తూరు రాధాకృష్ణయ్య, 2) కె. పరోజనమ్మ, 3) కె. విజయలక్ష్మి, 4) కె. లక్ష్మీరాజ్యం, 5) కె. మహేశ్వరి అనువారల తాలూకు నెల్లూరు జిల్లా గూడూరు తాలూకా గూడూరు టవున్ మురళ్ళంపేటలోని వార్డు నం. 13 డో. నం. 66 గల బిల్డింగులో గూడూరు టవున్ మాదరజా హోటలువారు బాడుగకు వుంటున్నారు. సదరు బిల్డింగ్ విషయంలో [illegible] సుప్రీంకోర్టులో పెండింగులో వున్నది. సదరు హోటలు పార్టనరు అయిన యస్. య[illegible] నారాయణ అనువారు సదరు బిల్డింగును ఇతరులకు సబ్ లీజు చేయుటకు ప్రయత్నించుచున్నారు. అట్లు సబ్‌లీజు చేసినచో మా కక్షిదారులకు బద్ధులు కాదని, కనుక ఎవరు కూడ అట్టి సబ్‌లీజుకు తీసికొనరాదని ఇందు మూలకంగా తెలుపడమైనది. -కె. వి. సుబ్బారావు, అడ్వకేటు

ప్రకటన

నెల్లూరుజిల్లా బుచ్చిరెడ్డిపాలెం మండలం రేబాలగ్రామ కాపురస్థుడనైన నేను ఇందువలన యావన్మందికి తెలియచేయడమేమనగా రేబాలగ్రామ కాపురస్థుడు కుంకా సుబ్బరామిరెడ్డిగారి కుమారుడు కుంకా జనార్ధనరెడ్డి పేర 2-11-1967వ తేదిన రిజిష్టరుకాబడిన రేబాల గ్రామ సర్వే నెం. 148-5, 148-8, 162 లలో మొత్తము 1-26 సెంట్లు మాగాణి భూమిని నేను కొనుగోలు చేయ నిశ్చయించుకొనియున్నాను. ఇందుమీదట ఎవరికైనా ఏలాంటి అభ్యంతరము లున్నను ఈ ప్రకటనవెలువడిన 15రోజుల లోగా వ్రాతపూర్వకముగా తెలియచేయగోరుచున్నాను. ఆ తర్వాత వచ్చు అభ్యంతరములు నన్నుగాని సదరు అమ్మినవారిని గాని బద్ధులను చేయవు.

దేవరం కోటారెడ్డి, s/o రామిరెడ్డి, రేబాల.
తేది 24-4-89

కందుకూరు డి॥ ము॥ కోర్టులో
O. S. No. 286/1988

కెనరా బ్యాంకు లింగసముద్రం రిప్రజెంటెడ్ బై బ్రాంచి మేనేజరు,
బ్రాంచి లింగసముద్రం, -వాది

Vs.

పూరిమిట్ల మునలయ్య -ప్రతివాది

To,
ప్రతివాది పూరిమిట్ల మునలయ్య
తండ్రి చినఅంకయ్య
లింగసముద్రం గ్రామం
లింగసముద్రం రెవిన్యూ మండలం
ప్రకాశం జిల్లా. -అనువారికి

ఈ నంబరున దాఖల్లయింటు పరివారము ల ఫొందు ని మిత్తం వగ్గిరాం నీవ దావా దాఖలు చేసినందున నీమగం ఆక్షేపణలు నిమిత్తం 8-5-89తేది వాయిదా వేయబడియున్నది. సదరు వాయిదా రోజు పగలు 10 గంటకు పై కోర్టుకు హాజరై నీమగం ఆక్షేపణలు తెలుపుకోవలసినది, లేనియెడల నీ పరోక్షమందు తీర్మానించబడును.

-కె. రామదాసు
వాది అడ్వకేటు

శివారెడ్డి పద్యాలు

కర్ణాటక

కాలుదువ్వుతుంటె కాంగ్రేసుపార్టీపై
రాబుమారు వినము రాడిపోసి
వర్షించలేరన్నగౌర్డ్ పైకించేస్తుంటె
గవర్నమెంటు దరాస్తుగమ్ముగుంట్లా

అటి జరూడు రాష్ట్రపతిపాల్న గత్యంత
రమ్ములేదు, ఇతర రాష్ట్రములకు
ఇవాళ మేలుకొలుపు యిది పెద్ద గుణపాఠం
బిక్షుతింగు, గాంధీ! బెస్తు త్రైవ్స్!

కవిత నాటకబెలుసు కర్ణాటకము తాను
వరికుపాట్లు దాని పవిరనమ్ము
మెత్తగుంటెతాడు కెత్తమాడించారి
పైసమిపిష్టి నీకు ప్రతిభిపెలుసు!

పెరగతుంది వ్యాధి పెద్దదై పోతుంది
పులుకుతుంది పైకి పుండి పుండి

పద్దినాలపాటు ప్రతికేంటు పరిపాల్న
అందర్నీ కింతాలంతా అవసరమ్మ!

అనారోగ్యం

హెల్తుచెల్పుదింది యూపుచ్య బెడ్మీద
వున్న పద్దినాలు, పూరిపోను
కదిలి బుంతలోన కదగటుపనులక్ష
మంచిపెద్ద అనుభవించలక్ష!

శీనయ్య

ఎంతోకాలమైంది ఏ విన్నదర్శించి
కవిచిలేను నిన్ను కలుసుకోవి
కలసిమెలసి మీదు కాంగ్రేసుజారంచ
పేకపైతె స్వర్గమేలెల్ల!

డేగా నారసింహారెడ్డి

ఎన్నినోన్న దార్టి కోత్సవ
ఉన్న విమున్నుందు, తమకు నొకటో రెండో
అన్నది, లెక్క పక్క
నన్నడిగితే, దేనికింక నా ఆన్సర్!

పినాకినీతీరం

(2వ పేజీ తరువాయి)

ఆ వందేమాతరం చిత్రాన్ని, ఆ కాంచన మాలను ఏకంటితో చూడాలో, బాటిగొప్ప తనాన్ని గూర్చి ఏనోటితో గొప్పగా చెప్పాలో, ఆ కంటితోనే మొన్న టి. వి. లో చూసిన ఆ వందేమాతరాన్ని ఈ నా డు అంతగొప్ప అనలేకపోతున్నాను. కాంచనమాల సౌందర్యాన్ని గూర్చి అంతగాపొగడలేకపోతున్నాను. పాతదై, కత్తిరింపులకు గురియై సమగ్ర రూపంలో టి. వి. లో ప్రదర్శింపబడ నందువల్ల అట్లాఅనిపించిందో, లేక యాభై ఏళ్ళ వ్యవధిలో చిత్రరంగంలో వచ్చిన అద్భుతమైన మార్పులవల్ల ఇప్పటి చిత్రాలను చూస్తూ దాన్ని చూడడంవల్ల అట్లా అనిపిస్తున్నదోగాని, వందేమాతరంలో టెంపో లేనేలేదు. కొన్ని సన్నివేశాలను కలిపి అతికించినట్లుంది గాని, కథగా వుత్సుకతను కల్గిస్తూ చకచకా సాగలేదు. రోజుల్లో అయితే గొంతు ఒక రిస్తారు, పాట ఒకరు పాడతారు, అందు వల్ల నటీనటుల సొంత శక్తిసామర్థ్యాల పరీక్షకు అస్కారంలేదు; వందేమాతరంలో కాంచనమాల కీచుగొంతు చెవులకుతొత్తుగా ఇంపుగాలేదు. కాంచనమాలకు ఆకర్షణీయమైన విశాల నేత్రాలున్నాయి; అవి ఇటు అటు అతి చంచలంగా కదిలి గిలిగింతలు పెట్టేకండ్లే. కాని వాటి కొంటెరూపులను ప్రేక్షకునికి చూపెట్టగలిగిన కెమరా ప్రజ్ఞ ఈనాటివలె ఆనాడు అంతగా లేదేమో! అందువల్ల అనాడు సమ్మోహనశక్తిగలిగిన సౌందర్యరాశి అనిపించుకున్న కాంచనమాల ఈనాటి తారలతో పోలిస్తే వెలవెలబోతుంది.

జనాభా పెరిగింది; థియేటర్లు వందలు వేలుగా పెరిగిపోయాయి; ప్రేక్షకులూ పెరిగిపోయారు; సాంకేతికంగా ఎంతో పురోభివృద్ధివచ్చింది; లక్షలు కోట్లువెచ్చించి చిత్రం తీయగలిగిన విశ్వాసం, అవకాశాలు లభించాయి; అన్నిటికంటేమించి ప్రేక్షకుల అభిరుచులు మారిపోయాయి. అందువల్ల పాతచిత్రాలు ఎట్లా వున్నాయో అని చూడడానికి, సరిపోల్చుకోడానికి తప్ప ఈ తరంవారేగాదు ఆ తరంవారుకూడా ఆ చిత్రాలను ఇప్పుడు చూసి ఆనందించలేకున్నారు, 'అబ్బ' అనలేకున్నారు. అర్ధ శతాబ్దపు కాలం తెచ్చిన విప్లవాత్మకమైన మార్పు ఇది!

అయితే అనాడు ఒక సమస్య ఆధారంగా చిత్రంతీయడం; అన్నిరసాలను మేళవించి అప్పటికి అందుబాటులోవున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిగా వుపయోగించుకొని ప్రేక్షకులను మెప్పించడం, గొప్పవిషయం. ఆ టు వంటి సాహసోపేతులు, సంఘ సంస్కరణాభిలాషులు, పురోగాములు, కళాభిజ్ఞులైనవారిలో బి.ఎన్. రెడ్డి, గూడవల్లి రామబ్రహ్మం వంటి పెద్దలు పేర్కొనదగినవారు. సాంకేతికంగా అభివృద్ధిచెంది, అన్నిటా అవకాశాలు అపారంగావున్న ఈరోజులలో ఆ బి.ఎన్. రెడ్డిగారే ఆ 'వందేమాతరం'నే ఆ కాంచనమాలతోనే తీస్తే అదెంత ప్రశస్తంగా వుంటుందోగదా అనిపిస్తుంది!

1939 నాటి 'వందేమాతరం' చిత్రాన్ని గూర్చి 21-4-1939 జమీన్‌రైతులో ప్రకటింపబడిన సమీక్షను ఈ సంచికలోనే వేరొకచోట పునర్ముద్రిస్తున్నాము. ఆ చిత్రాన్ని సమీక్షచేసిన కీ॥ శే॥ ముంగమూరు నరసింహారావు న్యాయవాది; రంగస్థల నటుడు; కథారచయిత; చిత్రసమీక్షకుడు. ఆ రోజులలో వీరి కథలు, చిత్రసమీక్షలు, ఇతర రచనలు ఎన్నో 'జమీన్‌రైతు' లో ప్రకటింపబడుతుండేవి.

శాంతిసూక్తం

(4వ పేజీ తరువాయి)

అని సందేశమిచ్చారు.

'జీవిత వందనం'లో

జీవిత నందనోద్యానంలో
పరువులెత్తాలి శాంతిమారుతాలు,
వికసించాలి ప్రేమ ప్రసూనాలు,
గుబాళించాలి సౌజన్య సౌరభాలు'
ఎప్పటికైనా శరణ్యం గాంధీపథం
అదొక్కటే మానవాళికి శుభప్రదం'

అని తన ఆశయాన్ని వెల్లడించారు.

'అద్దుగోడలు' కవితలో

ఇల్లు ఇరుకైనకొద్దీ
ఇబ్బందులు ఒళ్ళు వేస్తాయి.
ఇబ్బందులు దుబ్బన చూరలైతే
పురుగు పరుతుంది శాంతివృక్షానికి'

అని జీవితసత్యాన్ని తెలుపుతూ,

మహోన్నత వధాలకు మనస్సుని
మరల్చవలసిన పవిత్ర మతం
ఎందుకిలా సృష్టించింది
వైషమ్యాల అద్దుగోడలు!

అని మతాన్ని ప్రశ్నించారు.

'శాంతిసూక్తం'లో

నిన్నటి ముసలి లోకంకంటె
నేటి యువలోకం సువిశాలం
అయినా 'గిడసబారిందిసంస్కారాంకురం
చేదవృక్షాల మస్యలబ్బాయల్లో' అని

లోకరీతిని వ్యాఖ్యానించారు.

'ప్రతియింటా దీపావళి' లో

ద్వేషంతరిగి, ప్రేమపెరిగి
భయంతొలగి, శాంతికలిగి
లోకంవచ్చునదు కదిపించినప్పుడు
ప్రతినిత్యం ప్రతియింటా దీపావళి

అని సందేశమిచ్చాడు.

'మట్టి' మహత్యాన్ని భావించినవీరు.

మట్టిలేకుంటే మనిషి మనుగడ
మట్టికొట్టుకు పోదామరి!
మట్టిలేకుంటే మనిషి ఉండలేడు
మనిషిలేకున్నా మట్టి ఉంటుందేమో!

అని సందేహాన్ని తెలిపారు.

ఉగాదినిగూర్చి వీరు ఊహించిన తీరు కవితాకసౌరు.

మోడువారిన చెట్టు చిగురిస్తే
చిగురించిన చెట్టు కుసుమిస్తే
కుసుమించిన చెట్టు ఫలమిస్తే
కనులపండువు చేస్తుంది చెట్టు.

బాధామయ జీవితంలో, ఆశాకిరణాలు ప్రసరించాలి అని. అందుకేజాటిలు ఉగాది అంటే అందులేని ఆనందోత్సాహాలు అని ఉగాదిని ఊహించారు.

శర్మగారి కవితల్లోని భావాలు కొన్ని సూక్తులుగా సుందరంగా కనిపిస్తాయి.

'మానవుడేదైవం. మహాత్ముడైతే
మానవుడేదయ్యం. మలినాత్ముడైతే!
చదివినచదువుకి, చేతికొచ్చిందిసర్టిఫికెట్టు,
కొందరికైతే బంగారపుచెక్క
కొందరికది చాగితంముక్క' అనడం

నేటి విద్యావిధానంపై విసిరిన చతురోక్తి.

'మాట వైతాళికుడైతే
సుభాషితమవుతుంది,
మాట రసహృదయుడైతే
మధురకావ్యమవుతుంది' అని

సూక్తిగానే చెప్పాడు.

పండితులకు నచ్చితే అలమరలో
ప్రజలకు నచ్చితే అంతరంగంలో
ఎవరికీ నచ్చకపోతే పుస్తకం
ఎక్కడుందో తెలియనాకు. అని

నచ్చని పుస్తకంయొక్క గతిని స్థితిని చెప్పినాడు.

'అమ్మా! భారతనారీ' అను కవితలో స్త్రీజనుల దుస్థితిని అనేక భావాల్లో వ్యక్తీకరించాడు.

'జీవనాడి' కవితలో.

అధ్యాపకులనోళ్ళకి తాళాలుపడితే
విద్యార్థుల సైకిల్ పుల మూగవోతే.
పనిచేసేచేతులు గోళ్ళుగిల్లుకుంటుంటే
చూడలేను, చూడలేను ఆ దృశ్యం,
చెప్పలేను, చెప్పలేను ఆ బాధ, అని

చెపుతూ,

సామాన్యుని హృదంతరాళాలలో
సదా వినిపిస్తున్నది శాంతినినాదం,
అదే జీవనాడి సర్వప్రగతికి
అదే ప్రకాశం సకలజగతికి' అనే

వాక్యంతో గ్రంథం పూర్తి అయినది.

ఈవిధంగా ఈ గ్రంథం భావగంధంతో నిండియున్నది. అటు లోకాన్ని, ఇటు రాజకీయాన్ని, మతాన్ని, మానవస్వభావాన్ని, పరిస్థితుల ప్రభావాన్ని, తన లోకానుభవాన్ని, లోకదృష్టిని, సున్నితంగా, సూటిగా. సూక్తిగా, చతురోక్తిగా చిత్రించినవి శర్మగారు, ధీర గంభీర భావుకులు. ప్రతి పాఠకుడూ ఈ గ్రంథాన్ని చదివి, కవిహృదయాన్ని, లోకజ్ఞతనూ తెలిసికోవచ్చు. భాష అవ్యవహారికంగా నడిచింది. భావం గంభీరంగా ప్రసరించింది. 'శాంతిసూక్తం' పఠనకవితాభిమానులకు సరిక్రొత్త పుష్పగుచ్ఛం, రమ్యభావాల హారం. ★

ప్రేక్షకులే నిర్మాతలైతే టిక్కెట్లన్నీ ఫ్రీయే!

ఒక చిత్రంలో జాము బాగస్వాములుండే వి ప్రేక్షకునికి ఇష్టమయినదేనా ఇలా ంటి కెటుకలు తమిళ నిర్మాత 'వి. వి.' కి బాగా తెలుసు. ప్రముఖ తమిళ పత్రికా వినహాద కుడు, కథకుడు కల్కి రాసిన 'పొన్ని యిన్ సెల్వం' అనే సీరియల్ నవల ఆ రోజుల్లో తమిళ పాఠకులను విశేషంగా ఆకట్టుకుంది. దాన్ని 'వి. వి' ఐదుకోట్ల రూపాయలతో నిర్మించాలనుకున్నారు. ఎవరు ఐదురూపాయలు చెల్లిస్తే వాళ్ళకిచ్చే రసీదుమీద ఆ సినిమాను విడుదలయ్యాక ఉచితంగా చూడొచ్చని ఒక స్టాంపు వేస్తా రట. దీనికి ఆకర్షితులై ఇప్పటికే చాలా మంది ఐదురూపాయల చొప్పున మని ఆర్డర్లు పంపారట. ఈ సీ సం కోటి మందైనా పంపుతారని 'వి. వి' ఆశ. ఈ ఐడియాను మన తెలుగు నిర్మాతలెవరైనా అనుసరిస్తే,మనంఆశ్చర్యపడనక్కరలేదు.

డబ్బింగ్ చిత్రాల జోరు

స్ట్రెయిట్ చిత్రాలు తీసే నిర్మాతల పలువురి దృష్టి డబ్బింగ్ చిత్రాల మీద మరలింది. కథ కోసం అన్వేషణ, ఆర్టిస్టుల కాల్‌షీట్లకోసం ప్రాకులాట వగైరా అవస్థ లుండవు. నిర్మాణవ్యయం తక్కువ. దాని మీద ఎంతవచ్చినా లాభమే. అందుకే ఇటీ వల డబ్బింగ్ చిత్రనిర్మాతలలో పోటీ ఎక్కువైంది. ఒక తమిళ చిత్ర నిర్మాత ఐదున్నర లక్షలకు ఒక డబ్బింగ్ చిత్రం హక్కులు ఇస్తానంటే, మరో నిర్మాత ఆరులక్షలిచ్చుకొనేవాడు. తమిళ, మలయాళ కన్నడ నిర్మాతలకు వాళ్ళభాషల చిత్రాం కన్నా ఈ డబ్బింగ్ హక్కుల విక్రయం వల్ల అధికలాభాలొస్తున్నాయి. కాని, మన తెలుగు చిత్రాలనే ఇతర భాషల్లో డబ్ చేయడానికి ఇతరభాషా చిత్రాల నిర్మాతలు అంతగా ఉత్సాహం చూపడంలేదు. మొత్తం మీద తెలుగులో డబ్బింగ్ చిత్రాల జోరు మరింత ఎక్కువైతే, తెలుగు స్ట్రెయిట్ చిత్రాలకుదెబ్బ.

సింహపురీయుని చిత్రంలో చిరంజీవి

చిరంజీవితో ఒక చిత్రం తీయాలన్న నెల్లూరీయుడు శ్రీ పి. అమరనాద్‌రెడ్డి చిరకాలవాంఛ ఇంత కాలానికి నెర వేర బోతోంది. ఈయనకు చిరంజీవి జూలై నుంచి కాల్‌షీట్లు ఇచ్చారు. చిరంజీవి పక్కన అమల తొలిసారి నాయికగా నటించబోతుంది. అక్టోబర్‌కు షూటింగ్ పూర్తవుతుంది. మ్యూజిక్: రాజ్ - కోటి. కెమెరా: లోక్‌సింగ్, స్టంట్లు: రాజు. రవి; దలం. ప్రొడక్షన్: మోహన్. ఎడిటింగ్: వెల్లయస్వామి సహనిర్మాత: టి. ప్రకాశ్ కుమార్‌రెడ్డి. దర్శకత్వం: రవిరాజా పినిశెట్టి.

★

ఎం ఎస్ రెడ్డి అంకుశం బాగా వచ్చిందంటున్నారు!

డైరెక్టర్ కోడి రామకృష్ణ, హీరో డాక్టర్ రాజశేఖర్‌లు ఎంతో టెన్షన్‌గా ఉన్నా-ఎట్టకేలకు ఎం. ఎస్. ఆర్ట్ మూవీస్ "అంకుశం" చిత్రం షూటింగ్ పూర్త యింది. పిక్చర్ చాలా బాగా తయారైందని అంటున్నారు 'రషెస్' చూసినవాళ్ళు. ఒక హంతకుడిపై కొదమ సింహంలా లంఘించి పట్టుకుంటాడు సిన్సియర్ పోలీస్ ఆఫీసర్ విజయ్. కాని, పైఅధికారుల అండదండల్ని ఆసరాగా చేసుకుని, చట్టం చట్రంలో నుండి తప్పించుకుంటాడా పలుకుబడిగల హంత కుడు. ఐనా, విజయ్ ఛిన్నుడవలేదు. ఏ 'లా అండ్ ఆర్డర్' ని అడ్డుపెట్టుకొని ఆ దుర్మార్గుడు తప్పించుకున్నాడో-అదే 'లా అండ్ ఆర్డర్' ని తన చేతిలోకి తీసుకుని, ఆ హంతకుడ్ని వేటాడి తుదముట్టిస్తాడు విజయ్. ఆత్మరక్షణార్థం తప్పనిసరి పరి స్థితుల్లో చంపాల్సివచ్చిందని తన పై అధి కారులకు నిరూపిస్తాడు. ఎన్నో మలుపు లున్న కథ. డాక్టర్ రాజశేఖర్, జీవిత, సుధారాణి, గోపి, ఎ. జె. వి. ప్రసాద్, రామిరెడ్డి, చలసాని కృష్ణారావు, రంగ ప్రసాద్, బాబూమోహన్ నటించారు. మల్లెమాల గీతాలకు స్వర్గీయ సత్యం సమ కూర్చిన సత్యం స్వరానికి సువాసన మిళితం చేసినట్టుంది. నిర్మాత ఎం. శ్యాంప్రసాద్ రెడ్డి. స్క్రీన్‌ప్లే, దర్శకత్వం : కోడి రామ కృష్ణ. సమర్పణ : ఎం. ఎస్. రెడ్డి. మే మొదటి వారంలో విడుదలవుతుంది.

☆



"బ్లాక్‌టైగర్" లో రమేష్, భానుప్రియ

నిర్మాతల కళ్ళు పత్రికలమీద పడుతున్నాయి!

సినిమాలు పెరిగినట్లే పత్రికలుకూడా పెరుగుతున్నాయి. కొందరు నిర్మాతల దృష్టికూడా పత్రికారంగంమీద పడ్డాయి. "ఎంతో లాభంలేకపోతే, ఇన్నిపత్రికలు, ఇన్ని ఎడిషన్లు ఎలావెలువడుతున్నాయి? సినిమాలుతీసి చేతులు కాల్చుకోవడంకన్నా ఏదైనా పత్రిక పెడితే బావుండేలావుంది" అన్నాడిటీవలే ఓ నిర్మాత. అంత లాభ సాటిగా వుంటే, కొన్ని పత్రికలు యాజ మాన్యం ఎందుకు మారుతుందో తెలియదా నిర్మాతకు. కాకినాడ నుంచి రెండు కొత్త జిల్లా పత్రికలు వెలువడుతున్నాయి. క్రాంతినాథ్ సారధ్యంలో "తారకోడి", ఎస్. చిట్టిబాబు సారధ్యంలో "రూద్ర్వేళ" పత్రికలవి. "ఉదయం" పత్రికను కల్యాణి ఫిలిమ్స్ తీసుకున్నారనే వార్త మద్రాసులో గుప్పుమంది. తర్వాతంగానే

-తరువ 11 వ పేజీలో

నంది అవార్డులపై నిందలనీడలు!

చిత్రరంగ స్థాయిలో ఉన్న 'నంది'ని ఇవ్వడంతోపాటు ఇదివరకటిలాగే కొంత నగదుకూడా ముట్టజెప్పడంబే బాగుండేదని విజేతల అభిప్రాయం. ఐతే, ఏ ప్రాతిపదిక పైన ఈ ఎంపిక జరిగిందో ఎవ్వరికీ వివ రణ ఇవ్వకూడదని ప్రస్తుత 'తెలుగుదేశం' ప్రభుత్వ రాజకీయ పరిణామాల దృష్ట్యా జ్యూరీలకు ఆదేశాలివ్వబడ్డాయట. ఒకే ఏడు మూడు విలక్షణమైన చిత్రాలు "ఇన్ స్పెక్టర్ ప్రతాప్, సగటు మనిషి, నవ భారతం"లను ప్రతిభావంతంగా డైరెక్ట్ చేసిన ముత్యాల సుబ్బయ్యకు ఏదో ఒక అవార్డు వచ్చి తీరుతుందని ఆశించిన వారికి నిరాశే ఎదురైంది. అలాగే "కాంచన సీత"లో అద్వితీయంగా నటించిన జయ సుధకు అవార్డు వచ్చి తీరుతుందని చాలా మంది అనుకున్నారు. అసలామెకే ఎక్కువ మార్కులు వచ్చినట్లుంది కూడా. కాని, యువతరాన్ని ప్రోత్సహించడంకోసం భానుప్రియను ఎంపిక చేయడం జరిగిందని గుసగుసలు. ఇలాగే మరికొందరి పేర్లు జ్యూరీ సభ్యుల చర్చల్లోకి వచ్చినా- ఆ తర్వాత వదిలివేయడం జరిగిందట. 'రఘుపతి వెంకయ్య అవార్డు'ను బి. నాగిరెడ్డి, డి. వి. ఎస్. రాజు లాంటి సంపన్నులకు ఇవ్వకుండా తెలుగు చలనచిత్ర ప్రగతికి ఇతోధికంగా తోడ్పడి, నేడు ఆర్థికంగా వెనుకబడిన ప్రముఖులకు ఇచ్చి వుంటే సబబుగా వుండేదని విజ్ఞుల అభిప్రాయం. మొత్తంమీద ఈఏడుకూడా రాష్ట్రప్రభుత్వ అవార్డుల విషయంలో కాస్త అవకతవకలు జరిగినట్లుమాత్రం విశదమవుతోంది. అయిదు జాతీయ అవార్డులు పొందిన "దాసి" చిత్రానికి నంది అవార్డులలో కనీసం ఒక ప్రశంసాబహుమతికైనా నోచుకోకపోవడంబట్టి ఏమనాలో, ఎలా సమన్వయం చేసుకోవాలో అర్థంకాని విషయంకదా! రాజకీయాలను, వ్యక్తిగత స్వార్థాలను, పలుకుబడులను పరిగణన లోకి తీసుకొని ఇవ్వారా ఈసారూ నంది అవార్డులు అన్న శంక ఎవరికైనా కల్గక మానదు. భవిష్యత్తులోనైనా ప్రతిభను ప్రతిభగా గుర్తించి, అవార్డులలో రాజ కీయాలకు, వ్యక్తిగత స్వార్థాలకు చోటివ్వ కుండావుంటే. తెలుగువారి కీర్తి ప్రతిష్టలు జాతీయస్థాయికేకాదు; అంతర్జాతీయ స్థాయి కైనా వెళ్లగల్గుతాయి. ★

అవార్డులొచ్చినా అవకాశాలు రావడంలేదు!

"నాకు అవార్డులమీద అవార్డులు వస్తు న్నాయి. జాతీయ గుర్తింపు లభించింది. కాని, తెలుగు చిత్రాలలో అవకాశాలు రావడంలేదు." ఇది అర్చన బాధ. నిజమే. ఆమె తమిళ, మలయాళ, కన్నడ లాం గ్వేజ్ పుట్టింటకే, నిర్మాతలుఎగబడేవారు. గుడివాడ వ్యక్తులు. అందుచే గుడివాడ నిర్మాతలుకూడా ఆమెను పట్టించుకోవడం లేదు. నిజమే. పెరటిచెట్టు మందుకు పనికి రాదు కదా!

కాంగ్రెస్

(2వ పేజీ కొరవ)

చూస్తుంటే రాజీవ్‌గాంధీ మహాశయ కాంగ్రెస్ వాదులకు ఈ విపరీతబుద్ధి పుట్టిస్తున్న దేమోననిపిస్తుంది. ఆ విషయం ఇక్కడ చర్చించ దలచడంలేదు. కాని ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం, జిల్లాకాంగ్రెస్ కమిటీలు చేయవలసిన పనులను, నిర్వర్తించవలసిన కార్యక్రమాన్ని స్వయంగా ఢిల్లీయే చేపట్టినట్లు వ్యవహరిస్తుంటే, కొత్త చిక్కులు ఏర్పడుతున్నాయి...

కొందరు ఎ ఐ సి సి నాయకులు కాంగ్రెస్ వినాశానికి దారులు వేస్తున్నారా అనిపిస్తున్నది. పార్టీ వ్యవహారాలు కూడా ఈ విధంగా ఢిల్లీలో కేంద్రీకృతమయ్యేట్లుంటే కాంగ్రెస్ పతనాన్ని ఈరోజే వ్రాసి పెట్టు కోవచ్చు!

కాంగ్రెస్ పార్టీలోకి కొత్తగా కొందరిని చేర్చుకుంటున్నారు. పార్టీకి, నాయకులకు ద్రోహంచేసి, పరీక్షాసమయంలో వెన్నుపోటు పొడిచి కాంగ్రెస్‌ను బండ బూతులు తిట్టిన వారికికూడా స్వాగతం పలుకుతున్నారు. ఇంతకాలం కాంగ్రెస్‌తో సంబంధంలేనివారికి, కాంగ్రెస్ సంస్కృతి లేనివారికి, కాంగ్రెస్ వాసన ఎరుగనివారికి కూడా ప్రవేశార్హత కల్పిస్తున్నారు. కాంగ్రెస్ సంస్థ ఒక గంగానది; మురుగునీటితో, రోగాలకు నిలయంగావున్న గంగాజలం ఏవిధంగా పరమపవిత్రంగా భావించబడుతున్నదో; దొంగలకు, దారులకు, దేశభక్తులకు, దేశద్రోహులకు, కోటీశ్వరులకు దరిద్రులకు, అవినీతిపరులకు అవకాశాలుండు ఆశ్రయమైన కాంగ్రెస్‌ను స్థిరం పవిత్రమయంగానే పరిగణించాలి. ప్రత్యామ్నాయంగా మరో పార్టీ లేదు కాబట్టి! అందువల్ల ఎవరు చేరుతున్నా, ఎవరు చేర్చుకోబడుతున్నా ఇక్కు నోరు మూసుకొని పడివుండడం తప్ప కాంగ్రెస్ వాదులకు మార్గాంతరంలేదు. కాంగ్రెస్ వాదుల అనిశ్చితాయితనం, కాంగ్రెస్‌మీద వున్న శ్రద్ధ అభిమానాన్ని అసరాగా తీసుకొని అగ్రనాయకులు తమ ఇష్టం వచ్చినట్లు ఆచరిస్తే, పార్టీ విధ్వంసకరంగా వ్యవహరించదలిస్తే దాని పరిణామాలు విషమంగానే వుండబోతాయి. ఆ ప్రమాదాన్ని, ఆ వుపద్రవాన్ని కాంగ్రెస్ నాయకులు గుర్తించి నడుచుకోవడం అవసరమని హెచ్చరిస్తున్నాము.

నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డిగారిని ఢిల్లీలోనే కాంగ్రెస్‌లో చేర్చుకున్నారు; రాజీవ్ గాంధీయే స్వయంగా స్వాగతంచెప్పి సంప్రోక్షణ జరిపి ససైన్యంగా ఆంధ్రప్రదేశ్‌కు సాగనంపారట. శ్రీనివాసులురెడ్డివలె ఎటువంటి తతంగాలు, ముహూర్తాలు లేకుండా మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డిని, ఆయన అనుయాయులను చేర్చుకున్నారు. ఇప్పుడు తిక్కవరపు సుబ్బరామరెడ్డిగారిని రాజీవ్ గాంధీ కాంగ్రెస్‌లో చేర్చుకున్నట్లు ఎఐసిసి కార్యదర్శి శ్రీ కె. ఎన్. సింగ్ ప్రకటించారు.

సుబ్బరామరెడ్డి రాజకీయవాదికాదు; జీవితం అంతవరకు విశాఖపట్నంనుండి లోక్‌సభకు పోటీచేయాలని సంకల్పం కలిగింది. అందువల్ల విశాఖపట్టణాన్ని తన వ్యాపార కేంద్రంగానేగాక, తన దానధర్మాలకు, సేవాకార్యక్రమాలకు రాజధాని చేసుకున్నాడు. తాను ఏ పార్టీలో చేరబోవడంలేదని, స్వతంత్రుడుగానే వుండదలచానని మొదట ప్రకటించాడు. జీవితం తాను ఏ పార్టీలో చేరబోయేది వెల్లడించడానికి ఒక తేదీకూడా ప్రకటించాడు. ఆ తేదీకూడా దాటిపోయింది. ఇప్పుడు అకస్మాత్తుగా ఆయన రాజీవ్‌గాంధీచేత కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నట్లు కె. ఎన్. సింగ్‌గారి ప్రకటన వచ్చింది.

కాంగ్రెస్‌లో చేరదలచుకున్నవారికి నేరుగా ఢిల్లీలో ఎఐసిసియే ప్రవేశం కల్పించేటప్పుడు, ఆ ఢిల్లీనుండే ఎఐసిసి కార్యదర్శులు ప్రకటనలు చేసేటప్పుడు ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాలు, జిల్లాకాంగ్రెస్ సంఘాలు ఎందుకు? వాటన్నిటినీ రద్దుచేసి, పార్టీ పరిపాలనను నేరుగా ఢిల్లీనుండే కొనసాగించవచ్చుగదా! ఎవరికైనా, ఎంత గొప్పవారికైనా అఖిల భారత కాంగ్రెస్ సంఘం క్రింది సంఘాలచేత ప్రవేశం ఇప్పించాలిగాని, నేరుగా తానే ఇవ్వడం క్రింది సంఘాలను అవమానించడమే అవుతుంది. ప్రజాస్వామిక పంచాయతీ స్థాయినుండి ప్రారంభం కావాలని ఆర్భాటం చేస్తున్న ప్రధాని రాజీవ్‌గాంధీ తనపార్టీ విషయంలో అధికారమంతా తన చేతిలో కేంద్రీకృతం చేసుకోవడం శోచనీయం. ఈ పద్ధతికి వెంటనే స్వస్తి జరగకుంటే, కాంగ్రెస్‌వాదులే పార్టీకి స్వస్తి చెప్పేరోజు వస్తుంది. ప్రధాని, కాంగ్రెస్ అధ్యక్షుడు అయిన రాజీవ్‌గాంధీ పరిస్థితులను అంతవరకు విషమింప చేయకూడదు!

*

జిల్లావార్తలు

(5 వ పేజీ కొరవ)

నీటి తీర్వను మంజూరుచేసేందుకు సమావేశం ఆమోదించింది. అలాగే కుద్రపల్లె, బ్రాహ్మణపల్లె వరకువున్న రోడ్డులో ఇందిరానగరునుండి కంపసముద్రం వరకు గలరోడ్డును రోడ్డుభవనాలశాఖకు బదలీ చేయుటకు, బాదవాడనుండి రాజులపాడు వరకు వెగళ్ళపాడుమీదుగాగల రోడ్డును జి. ప్ర. పరిషత్‌కు దాఖలు పరిచేందుకు ఆమోదించబడింది.

మర్రిపాడు మండలానికి జీవనధార పథకం క్రింద 76 సేద్యపు బావులు మంజూరై పనిచేస్తున్నాయని, హరిజన కార్యాచరణ పథకము క్రింద 88-89 సంవత్సరంలో బావోలు, కంపసముద్రం గ్రామాల్లో 29 యూనిట్లుమంజూరైనాయని, సామూహిక అడవుల పెంపకం పథకంక్రింద ఎగళ్ళపాడు గ్రామంలో 50 ఎకరాలు మంజూరుకాబడ్డాయని శ్రీ నారాయణరెడ్డి తెలియజేశారు. బ్రాహ్మణపల్లె ప్రాథమిక పాఠశాలను ఉన్నత పాఠశాలగా మార్పు చేయుటకు ఏకగ్రీవంగా ఆమోదించారు.

కోటలో దుర్గంధం

మేజర్ పంచాయితీ అయిన కోటలో పరిశుభ్రత గురించి ఎవరికీ పట్టడంలేదు. వీధులలో సరైన డ్రైనేజీ వసతి లేనందువల్ల మురుగునీరు గుంటల్లో నిల్వవుండిపోవడంతో దుర్గంధభరితమై రోగాలకు నిలయంగా వుంటున్నది. తాళ్ళని మురికి నీళ్ళన్నీ వీధులలోకి చేరుతుంటాయి. పైగా వీధులనిమ్మింది శుభ్రంగా వుంచడం లేదు పంచాయతీకాళ్ళవారు. గ్రామంలో అనారోగ్యపరిస్థితులు తీవ్రరూపం దాల్చకముందే పారిశుధ్యానికి పంచాయతీ ప్రభువులు తక్షణచర్యలు గైకొనాలి.

*

సింహపురి

(4వ పేజీ కొరవ)

లోని వికలాంగులైన విద్యార్థినీ విద్యార్థులకు వస్త్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం. ఎల్. ఎ. శ్రీ సి. వి. శేషారెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పెట్ల చంద్రశేఖరరెడ్డి, వికలాంగుల సంక్షేమశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ వి. శివప్రసాద్ లింగం, కృష్ణంరాజు అభిమానసంఘం అధ్యక్షుడు శ్రీ జి.సూరి, కార్యదర్శి శేఖర్‌బాబు ప్రభృతులు పాల్గొన్నారు.

జిల్లా వినియోగదారుల సేవాసంఘం

నెల్లూరుజిల్లా వినియోగదారుల సేవాసంఘం అధ్యక్షుడుగా కె. కోటయ్య, ఉపాధ్యక్షుడుగా కె. చంద్రశేఖరరెడ్డి, కార్యదర్శిగా వజ్జె శేషరత్నం, కోశాధికారిగా ఆర్. జగదీష్, మెంబర్లుగా పి. ప్రభాకరరావు, ఆర్. రాజా ఎంపికైనారని అధ్యక్షుడు కె. కోటయ్య తెలియజేస్తున్నారు.

ఇ. డి. ఉద్యోగుల సదస్సు

పోస్టల్‌శాఖలో వెట్టిచాకిరీచేస్తున్న ఇ డి ఉద్యోగులపట్ల ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యవైఖరికి నిరసనగా జూన్ 4వతేదీ నెల్లూరులో ఒక సదస్సును నిర్వహించదలచినట్లు భారతీయ ఇ. డి. ఉద్యోగుల సంఘం ఆంధ్రా సర్కిల్ ఉపాధ్యక్షుడు శ్రీ సి. సుందర రామయ్య తెలియజేస్తున్నారు. బ్రాంచి పోస్టుమాస్టర్ల చేత నాలుగు గంటలు పని చేయించుకొంటూ రెండు గంటల శ్రమ ఫలాన్ని మాత్రమే చెల్లిస్తున్నారని; అలాగే ఐదు గంటలు పనిచేయాల్సిన ఇ. డి. ఉద్యోగిచేత ఎనిమిది గంటలపాటు వెట్టి చాకిరీ చేయించుకొంటున్నారని సుందర రామయ్యగారు అంటున్నారు.

నిర్మాతల కళ్ళు

(8వ పేజీ కొరవ)

కొందరు నిర్మాతలదృష్టి పత్రికారంగం మీద పడడం. దిగితేగాని లోతుతెలియదు. ఆ మధ్య తిక్కవరపు సుబ్బరామిరెడ్డికి కూడా పత్రిక నడపాలనే సంకల్పం కలిగింది. ఆయన్ని అవహేళనపరిచేరీతిలో "ది వీక్" వ మార్చి 1989 5 వ తేదీ సంచికలో బెంగుళూరు సచ్చిదానందమూర్తి, హైదరాబాద్ జి. ఎస్. రాధాకృష్ణ ఒక వ్యాసం రాశారని వారిమీద, ప్రధానసంపాదకుడు అమ్మార్ మాత్యూ, ఎడిటర్ ఇన్ ఛార్జ్ టి. ఆర్. గోపాలకృష్ణన్, సంపాదకుడు సురేంద్రవర్మ, న్యూస్ ఎడిటర్ వి. ఎస్. జయచంద్రన్, ప్రచురణకర్త జావేద్ మాత్యూలమీద 25 లక్షలకు పరువునష్టం దావా వేశాడు. కేసు ఐ. పి. సి. 249/69 గా హైదరాబాద్‌లోని అడిషనల్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టులో దాఖలు చేయబడింది. బహిరంగంగా క్షమాపణ చెప్పుకుంటే కేసు ఉపసంహరించుకోబడుతుందట.

జనవాణి

(8 వ పేజీ కొరవ)

గుణంగా విద్యుదుత్పత్తిని పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటోంది? ఈ ప్రశ్నలన్నింటికీ జవాబులు దాటవేస్తూ-ఈ విపత్కర పరిస్థితికి కేంద్రానిదే బాధ్యత అని రాష్ట్ర ప్రభుత్వం అనటం హాస్యాస్పదంగావుంది. పైగా ఈ విషయాన్ని ఎవరూ నమ్మడానికి సిద్ధంగా లేరు.

రామసపాళెం. —వి. వి. రెడ్డి.

*

డొల్లుకత్తెర

మేనెల 2 వ తేది శుక్రమౌఢ్యమి పూర్తియగును.

మేనెల 4 వ తేది నుండి డొల్లు కర్తరి ప్రారంభము.

ఏప్రెల్ తిథులు

29 శని అష్టమి ఉ. 10-02 గం. వ.
30 ఆది నవమి ఉ. 8-10 గం. వ.

మేనెల తిథులు

1 సోమ దశమి ఉ. 6-17 గం. వ. తదుపరి పూర్తి ఏకాదశి
2 మంగళ ద్వాదశి రా. 1-40 గం. వ.
3 బుధ త్రయోదశి రా 11-04 గం. వ.
4 గురు చతుర్దశి రా. 8-38 గం. వ.
5 శుక్ర అమావాస్య రా. 6-20 గం. వ.

-న్యాయంపాకుల శ్రీనివాసులు ఎం. ఎ.

50 ఏళ్ళనాటి వాహినీవారి చిత్రం

వందేమాతరం

[1989 ఏప్రెల్ 1 తేది విడుదలైన ఈ పత్రికాన్ని గురించి అడ్వకేటు కీ. శే. ముంగమూరు నరసింహారావు గారు వ్రాసిన సమీక్ష 21-4-1939 జమీన్‌రైతులో ప్రకటింపబడింది. దానిని ఈ తరమ్ పాఠకులకోసం యథాతథంగా పునర్ముద్రిస్తున్నాము. -సం]

వాహినీవారి వందేమాతరం నిన్న చూచితిని.

ఈ చిత్రంలో మాకు వంగా ప్రవేశపెట్టబడిన ముఖ్యాంశాలు రెండు. మొదటిది బీద బాగోరపు ముద్దుబిడ్డని ముద్దుట. రెండవది అరవ తెలుగు మాట్లాడే మదరాస్ రేపమారీ చిత్రములో కామిక్ ఎలిమెంటును చక్కగా పోషించినవాడు వీరిదు వురే. వీరి పాత్రపోషణ రసవంతంగాను, రక్తియుతంగాను ఉండినది. వార్లతో కూడిన ప్రతిసన్నివేశం అలాగే వుట్టింది. ఈ పాత్రం సృష్టించిన డైరెక్టరును అభినందించవచ్చు.

హీరోయిన్ జానకి. ఈ పాత్రమును నిర్వహించినది సుప్రసిద్ధ నటీమణి కాంచనమాల. విప్రనారాయణలో, గృహలక్ష్మిలో, శృంగారం ప్రదర్శించినది. ఆ ప్రకటనలో కొంత అతిరోషం కనబడ్డా, జాజఅని పేరుపడినది. నిహాసం, దుఃఖం, భక్తి, మొదలగు భావాలు, నేర్పుతో ఈమె నిర్వహించగలదా అనే సంశయం, అప్పట్లో ప్రేక్షకులకుండింది. ఆ రసాలుకూడా ప్రకటించే అవకాశం, మాంపిల్లలో ఈమెకు అందినది. అయితే ఆ చిత్రంలో ఈమె ప్రతిభ అంతగాఢంగా కనుపించలేదు. వందేమాతరం ఫిల్ములో మాత్రం, వివిధరస ప్రకటనంలో, నిండా అత్యున్నతస్థానం లేపట్టేసింది. శృంగార రసంలో కూడా మార్పు కానవచ్చింది. గృహలక్ష్మిలో శృంగారరసం, అతిగా చూపి, ప్రేక్షకజనాన్ని మెప్పిస్తే, దీనిలో అతిగాచేయకనే, ఇంకా అధనంగా అంతటిని మెప్పించింది. దుఃఖరస ప్రాకటము సహా మిగుల నాజూకుగా వుండినది. ఒకటి రెండు దృశ్యాలు, కంట్లలో ఇంకా అర్లే

కీ. శే. ముంగమూరు నరసింహారావు

కూర్పులను స్ఫురింపజేసే అత్త చేసిన చేష్టలుకూడా నవ్వు పుట్టించినవి. అయితే ఆ చేష్టలు వికారంగా ఉండి వెగటును కల్గించినవి ఆదిమండి ద్వేషం, కుయుక్తి, ఈర్ష్య మొదలగు దుర్గుణాలు. రిలీఫ్ లేదు. కడపట ఆమెకు పశ్చాత్తప్త హృదయము కలిగినందుకు రాలినంత కారణము కథలో లేదు.

మిగత సన్నివేశాలన్నీ, మామూలుగా ఫిల్ములో చూచేదే. వింతలేమిలేవు. పాత్ర వివక్షమాత్రం చేయవచ్చు.

ఇద్దరు అనందులలో మొదటి అనందుడుగా నటించిన బాలిక గొప్పతార కాగలదని తోస్తుంది. అల్లుడ్ని వెక్కిరించే దృశ్యమైతేనేం, వియోగానంతరం సంయోగం లభించినప్పటి దృశ్యాలైతేనేం, మిక్కిలి నాజూకుగా నిర్వహించబడ్డాయి.

రెండవ అనందుడి "పూలో, పూలో" పాట మరచుటకు సాధ్యంకాదు. మరికొంత తిన్నగా పాడియుండిన మరింతబాగుండేది.

ఆంగ్లంలో, 'హెన్ పెక్డ్ హజ్‌బెండ్' అంటారు. ఆడపెత్తనంలో చెప్పుక్రింద తేలువలె ప్రవర్తింపవలసివచ్చిన పాత్ర దొరసామి ధరించినాడు. వీరే జానకి మామ, గయ్యాళి పార్వతమ్మ భర్త. ఇతర చిత్రాల్లోవలె దీనిలోకూడా దొరసామి నటన చలనం లేకుండా, సైడీగా ఉండింది. అటని మాదిరి బాగా అర్ధచేసినవారు అంది వియ్యంకుడి వేషం వేసిన రాఘవన్.

ప్రధాన నాయకుడు చిత్తూరు నాగయ్య. ఆ పాత్రకుండవలసిన వయసుకన్నా కొంత వయసు మీరిన దానివలె కనబడ్డాడు. బ్రహ్మ విద్యార్థిగా గాని, నూతన పెండ్లి కొడుకుగాగాని, ఉండవలసిన చిన్నవాడుగా కానరాలేదు. గృహలక్ష్మిలో వీరిపాటలు శ్రావ్యంగా ఉండినవి. దీనిలో అంత శ్రావ్యంగా లేవేమో అని అనుమానం. కాని వీరి నటనలో, 'బెక్' అని వచ్చింది ఒక్కదృశ్యం. తాను జయతో కాడులో సిరాడు పోతుండగా, తన్ను కుమారుని సంతోషించడంతోనే, తాను ప్రకటించిన మనో విభ్రాంతి, దేవత "A" గా ఉండినది.

మసలుతున్నవి. జయ యింట్లో తాను రోగిగా ఉపచర్యలు చేయించుకొనుచున్నప్పుడు రఘు ప్రస్తావమువచ్చి రఘుఫోటో తాను విలోకించినప్పుడు, తనబాధ జయకు అగపడక తాను ప్రకటించిన పరితాపం అద్భుతంగా వుండినదని తప్పక చెప్పాలి. అటువంటిదే మరియొకదృశ్యం. దేహవ్యాధికి తోడు మనోవ్యథతో, దుర్భరంగా కర్రచేతపట్టుకొని, తన కొడుకుతో పూలు అమ్ముటకు పోయిన దృశ్యం. ఇందులో ఈమె గెటప్, నడవడి, విషాదావేశమును వెల్లివిరియజేయుచుండినవి. వీరసాన్నన్నా అవలీలగా, అమోఘంగా, ఆడేనటులను, ఆంగ్లంలో 'సర్‌సర్టెల్ ఆక్టర్లు' అంటాడు. కాంచనమాలకు ఈ పదవి లభ్యమగుచున్నది. గానకౌశలం అపరిమితంగా లేకున్నను ఈమె శరీరసౌష్ఠవమున్నూ ముఖ్యంగా నేత్రాలలో వుట్టిపడు తేజస్సు, సౌందర్యం, ఆంధ్ర టాకీలలో ఇప్పటివరకు ప్రధాన పాత్రలు వహించిన మరో తారలో కానరావు. దృష్టి భావస్ఫోరకము ఆమె నటనాకౌశలానికి వన్నె తేగలది.

కాంచనమాల ప్రేమ, జయ, కాంతం, వేషములు ధరించినవారు అంతగా ఒటంకింప లేకపోయినారు వారి పాత్రం పరిమితి ననుసరించి. కల్యాణిపాట శ్రావ్యంగా వుడ్డింది. కాంతా న్ని, తెలివిహీనురాలు గానో, మోటు పాతకాలపు బాలికగానో ప్రెజెంటుచేసి, ఆ భాగోరపు బిల్లడికి భార్యగా సందించియుండిన, కామిక్ ఎఫెక్టు ఇంకా బాగావుండేదేమో.

ఈ చిత్రం మొదటినుండి కొసవరకు చూపినపిదప కథావిధానంలో, కథా దర్శకత్వంలో కొన్ని ఆలోచనలు కలిగినవి.

(1) చిత్రానికిచ్చిన నామధేయం కథకు సార్థకమేనా? చిత్రం బయలుపడేవరకు నాన్‌కి స్లూమ్ అని తెలిసేదు.

(2) కథలో వస్త్వైక్యమున్నదా?

(3) రఘువు ఎక్కడికో ఉద్యోగాన్వేషణకై దేశంమీదపోయి, వారెక్కడుండేది తెలియనప్పుడు, వారితండ్రి చదివితల్లి వానికి రెండోపెండ్లి తలపెట్టడం, పైగా తండ్రి అట్టహాసంగా పిల్లనేర్పాటుచేయగా

వీటి జంటలో బయలుదేరడం, సమంజసమేనా?

(4) వేరుకు వేరుకు గాంధీలోపే పిల్లలకు రఘువు బ్రహ్మాండంగా జాతీయతను గూర్చి ఉపన్యాసం ఇవ్వడం ఉచితమేనా?

(5) పాపి రూయిన్సును చూపినారుగదా. అక్కడ ఆంధ్ర సామ్రాజ్యాన్ని గూర్చి గంభీరోపన్యాసంచేసిన రఘువు చిత్రంలో మళ్ళీ ఎక్కడైనా ఆంధ్ర సామ్రాజ్య కల్పనన్ని ప్రతిభను గూర్చి ప్రసంగం పెట్టుకున్నాడా? ఈ కాలపు తెలుగువిద్యార్థులు రాజ్యాధికారం యుక్తిలేదని రాబోయదా? ఈ సన్నివేశాన్ని ప్రవేశపెట్టింది?

(6) కథ తెరమీద మూడుగంటలకు పైగా నడిచింది. ఎంతమంచికథ అయినా రెండున్నరగంట మించితే విసుగుపుట్టింపక తప్పదే. యిన్నిసంవత్సరాల పర్యంతం జరిగే చరిత్రను కథగా చేపట్టడంలో ఔచిత్యమేమి?

ఇందులో అవసరమైనదృశ్యాలు కొన్ని లేవు. తల్లిని వెదుకుటకై ఇల్లువిడిచిపోయిన ఆనందుని యిల్లువిడిచే దృశ్యంతో వానిని విడువక, వాడు ఏదో ఒక ప్రాపుచేరేవరకు, వాడు పడ్డకష్టాలు ప్రదర్శించిన బాగుండేది. కొన్ని అనవసరపుపట్లు కత్తిరించి, ఇటువంటి దృశ్యాలు ఏల చూపకూడదు?

(8) మ్యూజికల్ డైరెక్షన్ విషయంలో ఒకమాట. బ్యాకుగ్రౌండు మ్యూజిక్ ఉద్దండంగా వుండింది.

(9) సీనరీ పరవాలేదు. నిండా బాగా వుండింది ఒకసీను. వర్షం వచ్చినపుడు రఘువు జయ ఇంటిలోనికి పోయినపిదప, అద్దంవెనుక సిరహావుటుగా కనపడిన వారి ఛాయలుగల సీను.

(10) ఫోటోగ్రఫీ బాగావుండింది.

సింహావలోకనంచేసిచూస్తే మొత్తంమీద తెలుగుటాకీలలో గౌరవస్థానం ఆక్రమించి వందేమాతరం వెలుగుచున్నదనే చెప్పవచ్చు. ★

వ్యవసాయ ప్రదర్శన

(4వ పేజీ తరువ)

దారు. రూ. 500 ల ఖరీదు చేస్తుందటఇది. గంటకు 50 కిలోలపప్పు తీస్తుంది. ఎక్కడికైనా సులభంగా చేతితో మోసుకపోగల్గినంత తేలిక. కరెంటు అవసరంలేదు. కరెంటుతో పనిలేదు. వేరుసెనగ పండించుకునే ప్రతిరైతూ వుంచుకోదగిన పరికరం ఇది.

ఉత్తరప్రదేశ్, బీహార్‌లు ఒకదాని కొకటి పోటీపడి తమ స్టాల్సును తీర్చిదిద్దాయి మధుర ప్రాంతంనుంచి తెచ్చిన చెరకు ఉత్పత్తులు వీటిలో విశేషాకర్షణ.

గుజరాత్ ప్రదర్శనలో వారి అగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ తయారుచేసిన వ్యవసాయ పనిముట్లు ప్రముఖంగా కన్పించాయి. ఇక్రిశాట్ సహకారంతో వారు రూపొందించిన వేరుసెనగ అధికోత్పత్తి విధానాలు, సహకార సంఘంద్వారా సామాన్యరైతుకు మేలుచేసే పాలవెల్లువ విజయాలు చాలా చక్కగా వివరించారు. మహారాష్ట్రీయులు వ్యవసాయ పరికరాలతోపాటు సేద్యాన్ని యాంత్రీకరించే చిన్న చిన్న యంత్రాలుకూడా ప్రదర్శించారు.

మొత్తంమీద ఈ వ్యవసాయ ప్రదర్శన ఆధునికతకై తహతహలాడుతున్న భారతీయ రైతుమనస్తత్వాన్ని ప్రతిఫలింపచేసింది.

చివరిదినం ఆంధ్ర, కర్ణాటక రైతులకు 6 తేది ఉదయం ప్రధాని రాజీవ్‌గాంధీని కలుసుకునే అవకాశం లభించింది. ఎంతో అభిమానంగా మాట్లాడారాయన. ★

జనరల్ నోటీసు

ఇందుమూలముగా నేను యావన్మందికి తెలియజేయునది ఏమనగా.లోగా 10-10-1988 వ తేదిన నేను నెల్లూరు టౌన్ మూలపేట సింగిరి సంఘం వాస్తవ్యులు కందల చిన్నయ్య కుమారుడు అబ్రహాంగారి వద్ద విక్రయ అగ్రిమెంటు ద్వారా కొనుగోలు చేసికొని అనుభవ స్వాధీనము చేయబడిన ప్లాటు నంబరు 61, నెల్లూరు బిట్ 1 మ్యూనిసిపల్ కాలని సర్వే నంబరు 2086, 2086/1 లలోని లేఅవుట్ ప్లాను దాఖలా తూర్పు:-రోడ్డు, దక్షిణము:-నం. 63 ప్లాటు, పడమర:-నం. 46 ప్లాటు, ఉత్తరము:-రోడ్డు, హద్దులలోని 88⅓ అంకణముల ఖాళీస్థలమును సదరు కందల అబ్రహాంగారు దురుద్దేశముతో మరల ఇతరులకు విక్రయము చేయుటకు ప్రయత్నము చేయుచున్నట్లుతెలిసినది. ఎవరైనను పై ప్లాటుకు సంబంధించి సదరు అబ్రహాం గారి నుండి విక్రయఅగ్రిమెంట్లు, రిజిస్టరు చేసుకొనిన యెడల చెల్లవు. వారు నేను తీసికొనబోవు సివిల్, క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురు.

ఇట్లు
ఎ. నవీన్‌కుమార్,
S/O దేవదానం, తిరంగుంట.
అల్లూరు మండలం, నెల్లూరు.

In the Court of the principal Sub-Judge, Tenali.

O. S. 83/81 E. P. 26/88

Between :

Sri Venkateswara swamy-vari Temple, Batchupet, Machilipatnam, rep. by its Executive Officer -DHR

And

Umar Khan and Others -J. Drs

దిగువ ఉదహరించిన జడ్జిమెంటు డెటార్సు తాలూకు స్థిరాస్తిని పై కోర్టువారు 8-6-1989 తేదిన ఉదయం 10-30 గంటలకు బహిరంగముగా వేలం వేయుదురు.

షెడ్యూలు

గుంటూరుజిల్లా, రేపల్లె సబురిజిష్ట్రారు వారి యిలాకా, కోపూరివారిపాలెం, h/o పల్లిపట్ల గ్రామంలోని ఈ రెంబదురాదాలో Attachment before Judgment order అయి Sale చాలసిన జడ్జిమెంట్ డెటార్సు స్వాధీన హక్కు భుక్తములోవున్న ఆస్తివివరము :-

Item No. 1 :-R.S.No. 234లో యు 1-12 సెంట్లు out of 3.46 cents.

హద్దులు :-

తూర్పు:-J.Drs భూమి

దక్షిణం:- -Do-

పడమర:-డొంక, ఉత్తరం:-డొంక

డి.హెచ్.ఆర్. విలువ రు. 11,300/-

Item No. 2

అర్.ఎస్. నం. 286/1 యు 1-10 సెంట్లు

డి హెచ్.ఆర్. విలువ రు 11,000/-

Item No. 3

అర్.ఎస్. నం. 288/2 యు 1-40 సెంట్లు

డి హెచ్.ఆర్. విలువ రు. 14,000/-

Item No. 4

అర్.ఎస్. నం. 288/8 యు 1-42 సెంట్లు

డి.హెచ్.ఆర్. విలువ రు. 14,200/-

పూరా నంబర్లు వెరశి యు 5.04 సెంట్లు అన్ని ఐటమ్‌లు కలిపి అమీనా విలువ రు. 50,000/-

L.V.S. Hanumanta Rao,
Advocate for D.H.R.

బ్రాహ్మణ మహాసభ నెల్లూరు

అర్యా! మననభవారిచే 22-6-89తేది సోమవారం ఉచిత ఉపనయనములు జరుపబడును. ఆసక్తి గలవారు 15-6-89తేది లోగా సంప్రదించండి.

కార్యదర్శి :
చతుర్వేదుల వెంకట కృష్ణనరసింహమూర్తి
16/898, అత్తిరోట అగ్రహారం
నెల్లూరు

1-6-89 తేది నుండి 10-6-89 తేది వరకు నెల్లూరు రాయాజివీధిలోని పున్నగిరి శంకరమఠమందు శ్రీ శంకర జయంతి ఉత్సవములు, సాయంత్ర వేళలో ఉపన్యాసములు జరుగును, ఆస్తికులెల్లరు విచ్చేయ ప్రార్థన.

In the Court of the District Munsiff Anantapur

O. S. No. 87/88

E. P. No. 254/88

Between:

Vadde Anjaneyalu -Petitioner

and

A. A. Ibrahim Saheb -Respondent

పైనంబరులో షెడ్యూలు దాఖలాఆస్తిని పైకోర్టువారియెదుట 6-6-89 వతేది బహిరంగముగాయాలం వేయబడును. కావలసిన వారువచ్చి సవాలు చేసుకొన వచ్చును.

షెడ్యూలు

అనంతపురం డిః॥ అనంతపురం సబ్‌డి॥లో చేరిన అనంతపురం మునిసిపల్ లిమిట్సులోయుండు యిండివివరం

బాబు పేట, S. No. 106-1, W. No. 4, D. No. 438, Asst. No. 1011 ఇందుకు చెక్కుబందీ: తూ॥ రోడ్డు, ద॥ ఖాళీ ఇంటి యొక్క కొట్టం, ప॥ రోడ్డు, ఉ॥ కుళ్ళాయప్ప కొట్టము.

వాది తిప్పుత్తు రూ. 5000/-
అమీనా వాల్యు రూ. 10000/-

-A. Ramanatha Rao
Advocate for D. Hr.

ఆత్మకూరు డి॥ ము॥ కోర్టులో

O.S. 192/88

సిండికేట్ బ్యాంక్ —వాది

Vs

1. ఎ. ఎం. ఎల్. నరసింహారావు వగైరా —ప్రతివాదులు

To

శ్రీ ఎ.ఎం.ఎల్. నరసింహారావు S/O వెంకయ్య అనువారికి పై నెంబరు దావాలో వాది సిపైచేసియున్న దావాలో నీకునోటీసు జారీ 8-6-89 తేది వాయిదా వేయబడియున్నది. కనుక నీవు ఆరోజు పగలు 10-30 గంటలకు పై కోర్టులో హాజరై నీసంగం ఆక్షేపణలను తెల్పుకోవలసినది. లేనియెడల నీపరోక్షమందు తీర్మానించబడును.

యస్. మహాదేవశాస్త్రి
అడ్వొకేటు.

మార్పు ముప్పు (మొదటి పేజీ తరువాయి)

ఎన్నికలో గందరగోళం వార్తలు వెలువడడం ప్రారంభమైన తర్వాత ఆయన గుంటూరు, కడప, అనంతపురం, కర్నూలు జిల్లాలలో పర్యటించి వచ్చారు. అయినంత విస్మయంగా వుండడం అన సృష్టి వాదులకు మరీ విచారము కల్గిస్తూంది.

ఈ అయోమయ పరిస్థితులవల్ల రాష్ట్ర కాంగ్రెస్‌లోని అధిక సంఖ్యాకులు ఆగ్రహం ప్రదర్శిస్తున్నారు. వ్యక్తిగా జనార్దనరెడ్డి పట్ల ఇష్టా ఇష్టాలను ప్రక్కనపెట్టినా, పార్టీపరంగా పిసిసిలో మార్పు, కాంగ్రెస్ ప్రతిష్ఠకే ముప్పుతెస్తుందన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తమౌతున్నది. ఆరేళ్ళ నుంచి ప్రతిపక్షంలో కూర్చోవలసి వచ్చిన పక్షంలో పలువురుగా వున్న పార్టీకి నాయకత్వం వహించే వ్యక్తిని ఎన్నుకునేటప్పుడే, అతడి మంచిచెడ్డలు ఆలోచించాలి; ఒకసారి నాయకత్వం అప్పగించిన తర్వాత ఆ వ్యక్తి సమర్థతను ప్రదర్శించే అవకాశం ఇవ్వకుండా తొలగించడం పొరపాటౌతుందని అధిక సంఖ్యాకులు భావిస్తున్నారు.

ముఖ్యమంత్రులు మారుతున్నా, ఢిల్లీ పెద్దల్లో అందరికీ ఆత్మగౌరవం లేకుండాగా అభివర్ణించి అధికారంలోకి వచ్చిన ఎన్.టి. రామారావుకు మరోసారి అటువంటి ప్రచారానికి అవకాశమివ్వడమంటే రాష్ట్రాన్ని ఆయనకు మరొక ఐదేళ్ళపాటు లీజుకివ్వడమే అవుతుందని వీరి వాదన.

ఇప్పుడు పి సి సి లో మార్పు తలపెట్టవలసిన అవసరం ఏమివచ్చిందనేది అందరి ప్రశ్న. జనార్దనరెడ్డి అధ్యక్ష బాధ్యత స్వీకరించిన ఐదునెలలకాలంలో రాష్ట్రంలో పార్టీకి నూతనోత్సాహం, ఉత్తేజం కల్గిందని అందరూ అంగీకరిస్తున్న విషయం. ఈ స్వల్పవ్యవధిలో ఆయన 18 జిల్లాలలో పర్యటించారు. విజయవాడ మోహనరంగా హత్యానంతర పరిణామాల వంటి క్లిష్ట పరిస్థితులలో, శివశంకర్ వాదాలత్వంవల్ల ఏర్పడిన ప్రమాదకర పరిస్థితులనుంచి చాకచక్యంగా పార్టీని తప్పించారు. రాయలసీమ, ఆంధ్ర ప్రాంతాలలోని ప్రధాన గ్రూపులన్నింటి సహకారం పొందగల్గారు. ఆర్ టి సి ఛార్జీల పెంపు వంటి సమస్యలపై నాయకులందర్నీ సమన్వయపరచి, తెలుగుదేశానికి భయోత్పాతం కల్గించే రీతిలో ఉద్యమాలు నడిపారు. వివిధ జిల్లాలలో ఆయన పాల్గొన్న సభలుకూడా విశేషంగా జనాన్ని ఆకర్షించాయి. ప్రతి సభ కిటకిటలాడే జనసందోహంతో జరిగింది. వెంగళరావువలె వాదాలత్వంతో ఎన్టీఆర్‌పై ఆరోపణలు చెవాకులు మాట్లాడకుండా హుందాగా ప్రవర్తించడంతో తెలుగుదేశం నాయకులకు కాంగ్రెస్‌ను తిట్టిపోసే అవకాశం కలగలేదు. ఈ పరిణామాలన్నీ పార్టీపట్ల ప్రజలలో అభిమానాన్ని అంకురింపజేశాయి.

కేవలం కొందరు నాయకులకు వ్యక్తిగతంగా జనార్దనరెడ్డిపై వున్న కోపంతో, పి సి సి మార్పు తలపెట్టి పార్టీకి ముప్పు తేవడం అందరిలోనూ విరక్తి, నిర్లిప్తత కల్గిస్తున్నాయి. ఈ మార్పువల్ల జనార్దనరెడ్డికి వ్యక్తిగతంగా జరిగే నష్టంకంటే, పార్టీకి జరిగే ప్రమాదం తీవ్రమైనదన్న విషయం ఢిల్లీ నాయకులకు అర్థం కావడం లేదు. జనార్దనరెడ్డిమీద ధ్వజమెత్తిన జగన్నాథరావు, మాణిక్యరావు, కేశవరావు వంటి తెలంగాణా నాయకులు ప్రజలతో సంబంధాలు కల్గినవారుకారు; అందరూ కోటీశ్వరులే! ఎప్పుడూ ఏ ప్రత్యక్ష ఎన్నికలోనూ నిలబడినవారుకారు; గెల్చినవారూకాదు. పార్లమెంట్ సభ్యుడు కె. ఎస్. రావు అర్హతకూడా ఆయనకున్న కోట్లరూపాయలధనమే! డబ్బున్నవాడు కాబట్టి, నెలల పర్యంతం ఢిల్లీలో కూర్చుని లాబీయింగ్ చేయగల్గుతున్నారు. ఇటువంటి నాయకుల మాటలను విశ్వసించి, అదే ప్రజాభిప్రాయమనే మూర్ఖత్వంతో ఢిల్లీ నాయకులు ప్రవర్తిస్తే - పార్టీ పతనానికి నాంది ప్రస్తావన పల్కినవారౌతారు.

జనార్దనరెడ్డిని మార్చి, చెన్నారెడ్డిని అధ్యక్షుడ్ని చేసినందువల్ల రాష్ట్రంలో పార్టీకి కల్గే ప్రయోజనమేమిటో ఎవరూ చెప్పలేకపోతున్నారు. చెన్నారెడ్డి ముఠాలకతీతుడైన వ్యక్తికాదు. పైగా ఎన్నో సంవత్సరాలు ఉన్నత పదవులలో వున్న వ్యక్తికాబట్టి సామాన్య కార్యకర్తలు, జిల్లాస్థాయి నాయకులు ఆయన దగ్గరకు అంత చనువుగా వెళ్ళలేరు. ఒకరు తనింటికి రావలసిందేతప్ప, తాను ఇంకొకరి ఇంటికి పోయేతత్వం కాదు. ఎవ్వరితో రాజీపడడం ఆయనకలవాటులేదు. జనార్దనరెడ్డి వినయసంపన్నుడు. పి సి సి అధ్యక్షుడు కాగానే ఆయన తనకు శత్రువులనుకున్న వారి ఇళ్ళకువెళ్లాడు. ఏ ముఠాతోనూ సన్నిహితంగా మెలగలేదు. అన్ని స్థాయిల నాయకులూ తన ఇంటిలో స్వేచ్ఛగా తిరిగే అవకాశం కల్పించాడు.

ఏదిఏమైనా ఇప్పట్లో పి సి సి మార్పు కాంగ్రెస్‌కు అంత క్షేమంకాదు. రాజీవ్ గాంధీ అటువంటి తప్పటడుగు వేయకనే ఆశించాలి.

★

••• అశ్రుతర్పణం

మా అభివృద్ధికి కారకుడు, తన ప్రేమాదరణతో, వాత్సల్యముతో
మా అందరికి అప్పుడై మార్గదీపంగా, మా ఇంటి వెలుగుగా,
మా అందరి హృదయాలను దీప్తివంతంచేసిన

శ్రీ దేశిరెడ్డి దశరధరామరెడ్డిగారు

అకస్మాత్తుగా 23-4-1989 తేది ఆదివారం ఉదయం 6 గంటలకు మమ్ము దుఃఖ సాగరమునముంచి దైవసాన్నిధ్యము చేరిరి. వారికి మా ప్రగాఢ శ్రద్ధాంజలిఘటిస్తున్నాము.

వారి ఉత్తరక్రియలు

3-5-89 బుధవారం శిలాప్రతిష్ఠ - నిలుపు

4-5-89 గురువారం శిలోద్వాసన - ఎత్తువేపు

గూడూరు తాలూకా, తిమ్మనగారిపాళెంలోని మా స్వగృహమున జరుగును.

కావున బంధుమిత్రులు తెలియగోరుతాము.

దేశిరెడ్డి సాయిప్రసాదరెడ్డి – కుమారుడు

" సరోజనమ్మ – భార్య

చిట్టమూరు హైమ, చిల్లకూరు సుహాసిని – కుమార్తెలు

చిట్టమూరు వెంకట్రామరెడ్డి – చిల్లకూరు కృష్ణప్రసాద్‌రెడ్డి – అల్లుళ్ళు

దేశిరెడ్డి అపర్ణ – కోడలు; మరియు మనుమళ్ళు, మనుమరాళ్ళు.

Edited, Printed & Publishedby N. Dolendra Prasad at the Zamin Ryot Press, - Nellore 524 001